IN MEDIA PUBLICATION PVT LTD

@vaartanews @mvnewstv

మన మీ.. వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

తెలుగు దిన పత్రిక

www.mivaartanews.com
TGBIL/25/A0512

శనివారం
05 సెప్టెంబర్ 2026

సూర్యపేట, హైదరాబాద్

MANA MI VARTA NEWS

సంపుటి : 02
సంచిక :65
పేజీలు : 12 వెల : 5/-

PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

వార్త
విలేకరులు కావలెను
91-8522888459 9515342857

## ఒవైసీ సోదరులు దేశ భక్తులు
# ఎలా అవుతారు..?



- భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు
- 'వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి
- అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు?
- అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది.

హైదరాబాద్

ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారని సీఎం రేవంత్ రెడ్డిని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రశ్నించారు. భాజపా జాతీయ కోఆర్డినేటర్‌గా నియమితులైన విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మీయ సత్కార సభకు రామ చందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి. అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు? అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది. - మిగతా3లో



## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

- సుప్రీంకోర్టు జడ్జి
- జంతర్ మంతర్ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జి భుయాన్ స్పందన
- పోలీసుల చర్యలు దిగ్భ్రాంతి కలిగించాయని వ్యాఖ్య
- 'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం

## నిర్మాణాల నాణ్యతలో
# రాజీపడొద్దు

- కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- మద్దూరులో, హకీంపేట, దౌల్తాబాద్‌లలో అభివృద్ధి పనుల పరిశీలన
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం



హైదరాబాద్

కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళ్తున్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతో పాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం - మిగతా3లో

- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలన్న కేఆర్ఎంబీ
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్న కేఆర్ఎం

## విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని
# విడుదల చేయొద్దు




## నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షల సాయం
- నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం భారత్ కీలక నిర్ణయం
- బాధితుల సమీప బంధువులకు ఉచితంగా డీఎన్ఏ ప్రొఫైలింగ్
- కేంద్ర, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు అందుబాటులోకి
- గుర్తుతెలియని మృతదేహాలతో డీఎన్ఏ సరిపోల్చే అవకాశం



## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం
# విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్
- ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం

## మంత్రుల్లో
# కొత్త టెన్షన్!

- మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ
- మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం
- జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా?
- కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది.
- కొందరు మంత్రుల శాఖలు మార్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరందుకుంది.



హైదరాబాద్

తెలంగాణ మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం. దీంతో జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా? అనే ఉత్కంఠ మొదలైంది. ఏ క్షణం ఏం జరుగుతుందోననే టెన్షన్‌లో ఇటు మంత్రులు.. అటు ఆశావహులు కనిపిస్తున్నారు. కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ ఎపిసోడ్‌పై మూడ్ ఆఫ్ ఎమ్మెల్యేల నివేదికకు సీఎం రేవంత్ - మిగతా3లో



## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ

# సంపాదకీయం

## సుభాష్ చంద్ర కేసులో ఏం జరుగుతోంది

మీడియా దిగ్గజం, ఎస్సెల్ గ్రూప్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్ర వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రక్రియలో కీలక పరిణామం చోటు చేసుకుంది.రూ.22006.57 కోట్ల క్లెయిమ్‌లకు గాను కేవలం రూ.6.5 కోట్ల చెల్లింపు ప్రణాళికకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఈ దివాలా ప్రణాళికకు డివిజన్ బెంచ్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో ఎన్ సీ ఎల్ టీ ప్రెసిడెంట్ జస్టిస్ అనుపిందర్ సింగ్ గ్రేవాల్ నేతృత్వంలో 5 మంది సభ్యుల ప్రత్యేక రాజ్యాంగ బెంచ్ ఏర్పాటు చేశారు. ఎన్‌సీఎల్‌టీ చరిత్రలోనే ప్రత్యేక బెంచ్ ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి ఐదుగురు సభ్యుల ప్రత్యేక బెంచ్ సెప్టెంబర్ 1, 2026న ఈ కేసులో నోటీసులు జారీ చేసింది. అశోక్ కుమార్ భరద్వాజ్, రీనా సిన్హాలతో కూడిన రెండవ నంబర్ ఎన్‌సీఎల్‌టీ డివిజన్ బెంచ్ ఈ దివాలా ప్రణాళికపై ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. మూడో సభ్యుడైన నిలేశ్ శర్మ ఇచ్చిన స్వతంత్ర ఉత్తర్వు సైతం డివిజన్ బెంచ్‌లోని ఇద్దరితో విభేదించడంతో మేజారిటీ తీర్పు లేనందున ఎటువంటి తుది ఉత్తర్వులు ఇవ్వలేమని ట్రిబ్యునల్ స్పష్టం చేసింది. మెజారిటీ అభిప్రాయం రాకపోవడంతో కేసును ఎన్ సీ ఎల్ టీ ప్రెసిడెంట్‌కు పంపారు.కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 419 (5) ప్రకారం చరిత్రలోనే మొదటిసారిగా 5 మంది సభ్యుల ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో జస్టిస్ అనుపిందర్ సింగ్ గ్రేవాల్, జ్యుడీషిల్ సభ్యులు బచు వెంకట్ బలరామ్ దాస్, మహేంద్ర ఖండేల్వాల్, టెక్నికల్ మెంబర్స్ అతుల్ చతుర్వేది, రవీంద్ర చతుర్వేదిలు ఉన్నారు. సుభాష్ చంద్ర వ్యక్తిగత హామీలపై రూ.22,006.57 కోట్ల రుణాలకు సంబంధించి రుణ దాతల క్లెయిమ్‌లపై ఆయన దివాలా పరిష్కార ప్రణాళికకు వెళ్లారు. ఈ క్రమంలో కేవలం రూ.6.5 కోట్లు చెల్లించేందుకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం తెలిపినట్లు వార్తలు వచ్చాయి. రూ.22 వేల కోట్లకు పైగా అప్పును రూ.6.5 కోట్లతో సెటిల్ చేసేందుకు 80.81 శాతం ఓటింగ్ ఉన్న రుణదాతలు ఆమోదం తెలిపారు. అయితే ఇది దాదాపు 99.97 శాతం రుణాల రద్దుకు దారితీస్తోంది.ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి 19.19 శాతం ఓటింగ్ కలిగిన సంస్థలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో ఇన్సాల్వెన్సీ అప్పీలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాయి. సుభాష్ చంద్ర, అతని గ్రూప్ చాలా ఏళ్లుగా ఆర్థిక సంక్షోభంతో ఇబ్బంది పడుతోంది. వారి రుణ భారం క్రమంగా పెరుగుతూ వస్తోంది. కంపెనీలు తమ రుణాలను తిరిగి చెల్లించలేకపోయినప్పుడు విషయం కోర్టుకు చేరింది. నివేదికల ప్రకారం, ఎస్సెల్ గ్రూప్‌కు సుమారు ?22,006 కోట్ల భారీ అప్పు ఉంది. దీన్ని పరిష్కరించడానికి, సుభాష్ చంద్ర కేవలం ?6.5 కోట్ల తిరిగి చెల్లింపు ప్లాన్ ఇచ్చారు. దీనిని ట్రైబ్యునల్ ఆమోదించింది. అంటే రుణాలు ఇచ్చిన బ్యాంకులు తమ రుణాలపై భారీగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ కీలక నిర్ణయం ఆమోదానికి దారితీసిన న్యాయ ప్రక్రియ కూడా చాలా ఆసక్తికరంగా ఉంది. సెప్టెంబర్ 2025లో, ఎన్ సీ ఎల్ టీ కి చెందిన ఇద్దరు సభ్యుల ధర్మాసనం మధ్య రెండు విభిన్న అభిప్రాయాలు వెలువడ్డాయి. తదనంతరం, ఫిబ్రవరి 2026లో, ఈ విషయాన్ని ట్రైబ్యునల్ మూడో న్యాయ సభ్యుడైన నిలేష్ శర్మకు నివేదించారు. ఆయన ఈ ప్రణాళికను ఆమోదిస్తూ తన నిర్ణయాత్మక తీర్పును వెలువరించారు. అంతకుముందు, నవంబర్ 2024లో, రుణదాతల కమిటీ 80.814 శాతం ఓట్లతో ఈ ప్రణాళికను ఆమోదించింది. దివాలా, బ్యాంక్రప్టసీ కోడ్ ప్రకారం, ఏ ప్రణాళిక ఆమోదానికైనా 75 శాతం మెజారిటీ అవసరం,ప్రజలు తరచుగా ఎన్‌సిఎల్‌టిని ఒక కంపెనీగా భావిస్తుంటారు. కానీ వాస్తవానికి ఇది ఒక ప్రత్యేకమైన పాక్షిక-న్యాయ సంస్థ. దీని పూర్తి పేరు నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్. దీనిని కేంద్ర ప్రభుత్వం, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 408 కింద, 2016 జూన్ 1న అధికారికంగా ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలోని జస్టిస్ వి. బాలకృష్ణ ఎరాడి కమిటీ సిఫార్సుల ఆధారంగా ఈ సంస్థను ఏర్పాటు చేశారు. సాధారణ కోర్టుల ద్వారా కాకుండా, ఒక ప్రత్యేక వేదిక ద్వారా భారత్‌లో వ్యాపార, కార్పొరేట్ వివాదాల పరిష్కారాన్ని వేగవంతం చేయడమే దీని ప్రాథమిక ఉద్దేశ్యం.కార్పొరేట్ ప్రపంచానికి సంబంధించి ఎన్‌సిఎల్‌టి కి విస్తృత శ్రేణి అధికారాలు, బాధ్యతలు ఉన్నాయి. ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ (ఎఃఅ, 2016) ప్రకారం, కంపెనీలను దివాలా తీసినట్లు ప్రకటించడం లేదా వాటి రుణాలను పరిష్కరించడం వంటి విషయాలను ఇది విచారిస్తుంది. అంతేకాకుండా, రెండు లేదా అంతకంటే ఎక్కువ కంపెనీల మధ్య విలీనాలు, ఒక కంపెనీని విభజించడం లేదా కార్పొరేట్ పునర్నిర్మాణానికి సంబంధించిన నిర్ణయాలను కూడా ఇది ఆమోదిస్తుంది. వాటాదారులు, కంపెనీ యాజమాన్యం మధ్య వివాదాలను, లేదా నష్టాల్లో ఉన్న కంపెనీ చట్టపరమైన లిక్విడేషన్‌ను కూడా ఎన్‌సిఎల్‌టి పర్యవేక్షిస్తుంది.క్లెయిమ్‌లోని ప్రతి ?100కి రికవరీ మొత్తం కేవలం మూడు పైసలు మాత్రమే. ఈ కేసు ఒక ముఖ్యమైన ప్రశ్నను లేవనెత్తుతోంది..దివాలాలను పరిష్కరించడానికి, రుణాలను వసూలు చేయడానికి ఒక ఆధునిక చట్రాన్ని సృష్టించేందుకు దివాలా, బ్యాంక్రప్టసీ కోడ్, 2016ను రూపొందించారు. ఈ చట్టం కంపెనీలకు, కార్పొరేట్ రుణగ్రహీతలకు పూర్తిగా వర్తిస్తుంది. అయితే, వ్యక్తులు, భాగస్వామ్య సంస్థల దివాలా, బ్యాంక్రప్టసీకి సంబంధించిన ఐబిసిలోని పార్ట్ 3, సాధారణ ప్రజల కోసం ఇంకా పూర్తిగా అమలు కాలేదు.ఒక ముఖ్యమైన మినహాయింపు ఉంది. ఐబిసి ??ప్రకారం, ఒక కంపెనీ లేదా భాగస్వామ్య సంస్థ తీసుకున్న కార్పొరేట్ రుణానికి ఒక వ్యక్తి వ్యక్తిగత హామీ ఇచ్చి, ఆ తర్వాత రుణగ్రహీత చెల్లింపులో విఫలమైతే, ఆ వ్యక్తి దివాలా ప్రక్రియను ఎదుర్కోవలసి వస్తుంది. అందుకే పెద్ద కార్పొరేట్ రుణాలకు సంబంధించిన కేసులలో వ్యక్తిగత దివాలా ప్రక్రియలను ప్రారంభించవచ్చు. అప్పుల్లో ఉన్న వ్యక్తి కేవలం ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లి దివాలా ప్రకటించుకోలేరు. వారు సాధారణంగా సంబంధిత న్యాయస్థానానికి వెళ్లి, అధికారిక న్యాయ ప్రక్రియను అనుసరించాల్సి ఉంటుంది. అప్పులు తీసుకున్న వ్యక్తి ఒక న్యాయవాది సహాయంతో దివాలా కోసం దరఖాస్తు చేసుకోవాలి. అప్పులు ఇచ్చిన సంస్థలు, చెల్లించాల్సిన అప్పులు, ఆస్తులు, ఆదాయంతో సహా తమ ఆర్థిక పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని అందించాలి. ఆ వ్యక్తి తాము నిజంగా తమ ఆర్థిక బాధ్యతలను నెరవేర్చలేకపోతున్నామని, తమ అప్పులు చెల్లించే సామర్థ్యానికి మించి ఉన్నాయని నిరూపించుకోవాలి. ఆ తర్వాత న్యాయస్థానం కేసును విచారిస్తుంది, సంబంధిత పార్టీల వాదనలు వింటుంది. అవసరమైన విచారణలు జరుపుతుంది.దివాలా ప్రకటించడం అంటే కేవలం అప్పుల నుంచి విముక్తి పొందడం మాత్రమే కాదు. ఇది ఒక వ్యక్తి ఆస్తులు, ఆర్థిక పరిస్థితులు, భవిష్యత్ అవకాశాలపై తీవ్రమైన ప్రభావం చూపుతుంది. ఇందులో అత్యంత ముఖ్యమైన పరిణామం వ్యక్తిగత ఆస్తుల అమ్మకం. అప్పటి పరిస్థితులు, వర్తించే చట్టాలను బట్టి, ఇల్లు, కారు లేదా ఆభరణాలు వంటి ఆస్తులను దివాలా ప్రక్రియలో చేర్చి, రుణదాతలకు చెల్లించడానికి ఉపయోగించవచ్చు. కొన్ని ముఖ్యమైన వస్తువులను కాపాడుకోగలిగినప్పటికీ, దివాలా అంటే ఒక వ్యక్తి తన ఆస్తులన్నింటినీ ఉంచుకొని, అప్పులన్నీ తీరిపోతాయని కాదు. ఒక వ్యక్తి ఆర్థిక ప్రతిష్ట కూడా తీవ్రంగా దెబ్బ తింటుంది. ఫలితంగా భవిష్యత్తులో రుణాలు పొందే సామర్థ్యంపై తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. దీనివల్ల సాంప్రదాయ బ్యాంకింగ్ క్రెడిట్ సేవలను పొందడం కష్టమవుతుంది.

# కులగణనపై అనుమానాలెన్నో!?

దేశంలో కులగణన నిజంగా జరిగితే స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కులగణనగా చరిత్రలో నిలువబోతున్నది. మెజారిటీగా ఉన్న బీసీ సామాజిక వర్గాల ప్రజలు జనగణనలో భాగంగా సాగుతున్న కులగణనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. 96 ఏండ్లుగా ఎదురుచూస్తున్న కులగణనను సక్రమంగా పూర్తిచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు కోరుతున్నారు. ఆ కులగణన అందించే గణాంకాల వెలుగులో ఏండ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన బీసీ సామాజిక వర్గాల ప్రజల సంక్షేమం గురించి ప్రభుత్వాలు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ఆశిస్తున్నారు. అయితే, కులగణన కోసం కేంద్రం అమలు చేస్తున్న చర్యలు మాత్రం..బీసీ సామాజిక వర్గాల ఆశలపై నీళ్లు చల్లే విధంగా ఉన్నదన్న అనుమానంతో ఆవేదన చెందుతున్నారు.సామాజిక సేవలు అన్వేషించండి 2011లో నాటి కేంద్ర ప్రభుత్వం కులాల సర్వే చేసి అందించిన కులగణన వివరాలు ప్రామాణికంగా లేవని సుప్రీంకోర్టు చెత్తబుట్టలో వేచింది. 2027 కులగణన అందించే లెక్కలు కూడా అదేవిధంగా ఉండబోతున్నాయా అనే అనుమానం మళ్లీ తలెత్తుతున్నది. దేశవ్యాప్తంగా జనగణన మొదటి దశ ప్రారంభమైంది. ఏప్రిల్ 2026లో మొదలైన ఈ ప్రక్రియ ఈ యేడాది సెప్టెంబర్‌లో ముగియనున్నది. దేశ ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా కులగణన వివరాలను మొదటి దశలోనే సేకరించాలని బీసీ సంఘాలు, మేధావులు విన్నవించగా..మొదటి దశలో ఎస్సీ, ఎస్టీ వర్గాల వివరాలకే పరిమితం చేశారు. బీసీ వర్గాలకు హామీ ఇచ్చిన సమగ్ర కులగణన సంగతేందని అడిగితే.. రెండవ దశలో తప్పకుండా చేపడుతామని మళ్లీ హామీ ఇచ్చారు. ఇప్పుడు.. మొత్తం 16 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రెండవ దశ జనగణనలో సేకరించనున్న వివరాల నమూనా పత్రాలను కేంద్ర హోంశాఖ ఈ ఏడాది జూన్ 27న విడుదల చేసింది.ప్రభుత్వ సేవలు పొందండి డిజిటల్ పద్ధతిలో జరుగనున్న జనగణనలో భాగంగా..ప్రజలు స్వచ్ఛందంగా తమ కులాన్ని తామే నమోదు చేసుకోవడానికి ప్రత్యేక కాలమ్‌ను సర్వే కాలమ్‌లో చేర్చారు. కుటుంబ పెద్ద తమ కులం ఇదని తానే స్వయంగా తెలిపితే దానిని ఎన్యుమరేటర్ రికార్డ్ చేస్తారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ముందే నోటిఫై చేసిన కమ్యూనిటీ కోడ్ నంబర్లను వాడుతారు. మిగతా కులాల వారు మాత్రం తమ కులం ఇది అని చెప్పడం కోసం ప్రత్యేక కాలమ్‌ను ఏర్పాటు చేశారు.





కులగణనకు కట్టుబడి ఉన్నామని ప్రకటించిన కేంద్రం ఇందుకోసం ప్రతికులానికీ ఒక యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్‌ను కేటాయిస్తుందని సామాజిక శాస్త్రవేత్తలు, బీసీ సామాజిక వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్న సమయంలో తీసుకున్న ఈ నిర్ణయం అందరినీ ఆందోళనకు గురిచేస్తున్నది. 1931లో జరిగిన చివరి కులగణనలో తేలిన కులాల సంఖ్య సైతం 4,147 మాత్రమేనని తెలిసి కూడా తప్పుడు పద్ధతిలో గణాంకాలను చేసి విశ్వాసం లేకుండా చేశారని సుప్రీంకోర్టు ఆనాడు ఆ కులగణన నివేదికలను పూర్తిగా తిరస్కరించింది. నేడు ప్రత్యేక కాలమ్ పేరుతో శాస్త్రీయత లేని విధానంలో జరుగుతున్న కులగణననూ పాత విధంగానే చేస్తున్నారని బీసీ సామాజికవేత్తలు, ఉద్యమ నేతలు, మేధావులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఈ మధ్యన బిహార్, తెలంగాణ రాష్ట్రాల్లో జరిగిన కులగణన ఒక శాస్త్రీయ నమూనా ప్రకారం చేసినట్టు ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ పద్ధతిలో ఎందుకు కులగణన చేయడం లేదోనని మేధావుల అనుమానం. ప్రతి కులానికీ ఒక నెంబర్ కేటాయిస్తూ కులాల పట్టిక ముందే ఎన్యుమరేటర్‌కు అందిస్తే ప్రజా వ్యవహారంలో ఒక కులానికి ఉన్న అనేక మారుపేర్లన్నింటినీ కలిపి ఒకే నెంబర్ ఉంటుంది. ప్రజలు ఇచ్చే సమాచారాన్ని బట్టి ఎన్యుమరేటర్ సరైన నెంబర్‌ను కులం కాలమ్‌లో రాస్తారు. అలా చేయడం వల్ల సరైన శాస్త్రీయ పద్ధతిలో చేసినట్టు కనబడుతుంది. కానీ దానిని తిరస్కరించి ప్రత్యేక కాలమ్‌ను ఏర్పాటు చేసి నేడు బీసీ సామాజిక వర్గాల ప్రజల్లో పలు అనుమానాలు తలెత్తేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆవేదన చెందుతున్నారు.

సామాజిక ఉద్యమకారుల ఆలోచన మేరకు మేధావుల సూచనలను పరిగణనలోకి తీసుకొని ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ 2027 జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలి. బీసీలకు రావాల్సిన హక్కుల విషయంలో ఆలోచన చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. కోర్టులు గుర్తించగలిగే ప్రామాణిక గణాంకాలను ఈ కులగణన సాధించి, ప్రజా సంక్షేమానికి బాటలు వేయాలని బీసీ సామాజిక వర్గాల ప్రజలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రజాస్వామిక పాలన అంటే మెజారిటీ వర్గాల ఆకాంక్షలకు అండగా నిలబడడమేనని వారు అభిప్రాయపడుతున్నారు.

# విదేశీ వర్సిటీలు మనకెందుకు?

'హైదరాబాద్‌లోనే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటీ వంటి ప్రపంచ స్థాయి సంస్థల విద్యను పొందేలా చేయాలన్నదే నా సంకల్పం. చాలామంది నేతలు తమ పిల్లలను విదేశాల్లో చదువు కోసం పంపాలని అనుకుంటారు. కానీ నేను ప్రపంచంలోని అత్యుత్తమ విద్యను తెలంగాణకు తీసుకురావాలని అనుకుంటున్నాను. యువత భవిష్యత్తు, దేశ నిర్మాణం అనేవి రాజకీయాలకు అతీతంగా ఉండాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విదేశీ యూనివర్సిటీల సందర్శన సందర్భంగా వ్యాఖ్యానించారు.బోధనా సామగ్రి పొందండి విదేశీ విశ్వవిద్యాలయాలు మన దగ్గరకు వస్తే ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. తద్వారా బ్రెయిన్ డ్రెయిన్‌ను అరికట్టవచ్చునని ప్రభుత్వం చెప్తున్నది. విద్యార్థులు విదేశాలకు వెళ్లడానికి కారణం కేవ లం అక్కడి విశ్వవిద్యాలయాల్లో చదువు కోసమే కాదు. నాణ్యమైన ఉపాధి, పరిశోధన అవకాశాలు, కెరీర్ అభివృద్ధి, పరిశ్రమలతో అనుసంధానం అనే అంశాలతో ముడిపడి ఉన్నదనేది వాస్తవం. రాష్ట్రంలో వందేండ్లు పూర్తిచేసుకున్న ఘనమైన కీర్తి కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ ఉన్నది. తెలంగాణ సామాజిక, విద్య, సాంస్కృతిక, రాజకీయ చరిత్రలో ఈ వర్సిటీ కీలక పాత్ర పోషించింది. అనేకమంది మేధావులు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలకులు, ప్రజాప్రతినిధులను ఈ విశ్వవిద్యాలయం తయారుచేసింది. దీనితోపాటు కాకతీయ యూనివర్సిటీ, జేఎన్‌టీయూలను బలోపేతం చేయకుండా విదేశీ విశ్వవిద్యాలయాలు అవసరమా? అనే మౌలిక ప్రశ్న ఇప్పుడు తలెత్తుతున్నది. ప్రపంచంలోని విదేశీ విద్య తెలంగాణకు వస్తే పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటుందా? లేదా భారీ ఫీజులు చెల్లించగలిగే కొద్దిమంది విద్యార్థులకు మాత్రమే పరిమితమవుతుందా? ప్రస్తుతం తెలంగాణలో 41 విశ్వవిద్యాలయ స్థాయి సంస్థలు ఉన్నాయి. వీటిలో 17 రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, 8 కేంద్ర విశ్వవిద్యాలయాలు లేదా జాతీయ ప్రాధాన్యతా సంస్థలు, 16 ప్రైవేట్, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. 2,198 కళాశాలలు కూడా ఉన్నాయి. ఇంత పెద్ద ఉన్నత విద్యావ్యవస్థ మన దగ్గర ఉన్నప్పుడు, దానిని మరింత బలోపేతం చేయడమా? లేదా ప్రపంచ ప్రఖ్యాత విదేశీ విశ్వవిద్యాలయాలను కొత్తగా తీసుకురావడమా?-ఈ రెండింటి మధ్య సమతుల్యతపై చర్చ జరుగాల్సిన అవసరం ఎంతో ఉన్నది. ఆక్స్‌ఫర్డ్, హార్వర్డ్, కేంబ్రిడ్జ్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విదేశీ విశ్వవిద్యాలయాలను మన దేశంలోకి ఆహ్వానించాలన్న చర్చ ఎప్పటినుంచో ఉన్నది. నూతన జాతీయ విద్యావిధానం2020లో కూడా ఉన్నత విద్య అంతర్జాతీయీకరణకు ప్రాధాన్యత ఇచ్చింది. యూజీసీ 2023లో విదేశీ ఉన్నత విద్యాసంస్థలు భారత్‌లో క్యాంపస్‌లు ఏర్పాటు చేసుకొనేలా ప్రత్యేక నిబంధనలు తీసుకొచ్చింది. అయితే మన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిధుల కొరత, అధ్యాపకుల కొరత, మౌలిక వసతుల లేమితో కుదేలవుతున్న



తరుణంలో విదేశీ విశ్వవిద్యాలయాలకు స్వాగతం పలుకడం వల్ల అసలు ప్రయోజనం ఎవరికి? అనే ప్రశ్న కూడా ఉదయిస్తున్నది.

తెలంగాణలో ఇప్పటికే ఉన్న ప్రైవేటు, డీమ్డ్ విశ్వవిద్యాలయాలు కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చుకున్నాయి. అధిక ఫీజులు, డొనేషన్లు, వివిధ పేర్లతో వసూళ్లు సామాన్య కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మరో రూపంలో విదేశీ విశ్వవిద్యాలయాలు ప్రవేశిస్తే విద్య మరింత ఖరీదైన వస్తువుగా మారే ప్రమాదం ఉన్నదనే ఆందోళన సహజమే. ప్రభుత్వ విద్యాసంస్థలు బలహీనపడుతున్నకొద్దీ వాటిపై ఆధారపడే పేద, మధ్యతరగతి విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాలు, ఆదివాసీ గూడేలు, సంచార జాతులు, దళితులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ విశ్వవిద్యాలయాలే ప్రధాన ఆధారం. అయితే విదేశీ వర్సిటీలు తెలంగాణలో ఏర్పాటైతే వాటిలో ఈ వర్గాల విద్యార్థులకు ఏ రకంగా విద్యను అందిస్తారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 25% సీట్లను పేదలకు ఇవ్వాలని ఉన్నా అమలు చేయలేని పాలకులు రేపు విదేశీ వర్సిటీల్లో ఈ వర్గాల విద్యార్థుల భవిష్యత్తు ఏమిటి? అనే ప్రశ్న మౌలికంగా ఎదురవుతున్నది.

భారత రాజ్యాంగం సామాజిక న్యాయానికి, సమాన అవకాశాలకు పునాది వేసింది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో అమలవుతున్న రిజర్వేషన్ విధానం వెనుక చారిత్రక, సామాజిక అసమానతలను తగ్గించాలనే లక్ష్యం ఉన్నది. విదేశీ విశ్వవిద్యాలయాలు రాష్ట్రంలో కార్యకలాపాలు ప్రారంభిస్తే ఈ రాజ్యాంగ విలువలను అవి ఎలా అమలు చేస్తాయి. కేవలం విదేశీ బ్రాండ్ పేరుతో సంస్థలను తీసుకురావడం కాదు, అందరికీ అందుబాటులో ఉండే నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కూడా నిర్ధారించాలి. విద్యను మార్కెట్‌కు అప్పగించి, పేద విద్యార్థులను బయట నిలబెట్టి ప్రపంచస్థాయి విద్యాసంస్థలు నిర్మించడం సామాజిక న్యాయం కాదు. విదేశీ విశ్వవిద్యాలయాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి, ఫీజుల విషయంలో నియంత్రణ లేకుండా వదిలేస్తే విద్యారంగంలో వాణిజ్యీకరణ మరింత వేగం పుంజుకొనే ప్రమాదం ఉన్నది. మన దగ్గర ఉన్న విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయికి తీసుకెళ్లకుండా, ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలను బయట నుంచి దిగుమతి చేసుకోవడమే అభివృద్ధి నమూనా కాదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే స్కిల్ యూనివర్సిటీ వంటి వాటిని ముందుకు తీసుకువస్తున్నది. నైపుణ్యాభివృద్ధి అవసరమే. కానీ నైపుణ్యం నేర్చుకున్న తర్వాత విద్యార్థులకు ఉద్యోగాలు పరిశ్రమలతో అనుసంధానం ఎలా ఉంటుంది?

విదేశీ వర్సిటీల నుంచి మంచి పద్ధతులను నేర్చుకోవచ్చు. అంతర్జాతీయ సహకారాన్ని పెంచుకోవచ్చు. పరిశోధన భాగస్వామ్యాలు చేసుకోవచ్చు. ప్రపంచస్థాయి అధ్యాపకులను ఆహ్వానించవచ్చు. కానీ అదే సమయంలో మన ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసి విదేశీ సంస్థలపై ఆధారపడటం మాత్రం సరైన విద్యావిధానం కాదు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను ప్రపంచస్థాయికి తీసుకెళ్లే సంకల్పమే అసలైన విద్యా సంస్కరణ. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలహీనపరిచి వాటికి ప్రత్యామ్నాయంగా విదేశీ విశ్వవిద్యాలయాలను నిలబెట్టడం మాత్రం విద్యలో సమానత్వానికి ప్రమాదకరం.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా "వంటా వార్పు"

**కాప్రా,వంపుగూడ సెప్టెంబర్ 4: (వార్త ప్రతినిధి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వంపుగూడా డివిజన్లో చేపట్టిన "వంటా వార్పు" నిరసన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. వంపుగూడ లో నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు నెలకు ?2,500, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ కాప్రా డివిజన్ అధ్యక్షులు బైరి నవీన్ గౌడ్ ఎంకే బద్రుద్దీన్ , బైరి భాస్కర్ గౌడ్, వడ్లకొండ కృష్ణ గౌడ్ , కొప్పుల కుమార్, కృష్ణ , ఎన్ మహేష్, ఇంద్రయ్య , శివకుమార్, మచ్చ కొండల గౌడ్, రేగళ్ల సతీష్, మహిళ నాయకురాలు సరోజ , సరిత ,లత ,సరిత నాయక్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# రామంతాపూర్ జ్యోతిరావు పూలే సేవా సంఘం

**– ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ కృష్ణస్వామి 133 వ జయంతి వేడుకలు**

**రామంతాపూర్, సెప్టెంబర్ 4 ( మన మీ వార్త):**

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్ కృష్ణస్వామి 133 వ జయంతి వేడుకలను రామంతాపూర్ జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ దీటీ మల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ సమాజ అభ్యున్నతి కోసం కృష్ణస్వామి చేసిన సేవలు ఆదర్శప్రాయమని అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, సమసమాజ నిర్మాణం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ కృష్ణస్వామి ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజా సేవలో ఆయన అందించిన విలువలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, కే. లక్ష్మణ్, వినయ్, రాజగోపాల్, వెంకటేష్, శ్రీధర్, అలివేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి సేవలను స్మరించుకుంటూ పలువురు వక్తలు మాట్లాడారు.





# ఫలించిన సుదర్శన్ రెడ్డి, భూపతిరెడ్డి కృషి.. ఖరీఫ్‌కు నీటివిడుదల

**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 04, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

ఎట్టకేలకు సుదర్శన్ రెడ్డి , భూపతిరెడ్డి కృషి ఫలించింది. జిల్లాలోని నిజామాబాద్ గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల కింద ఉన్న ఆయకట్టు రైతులకు ఖరీఫ్ సీజన్‌లో సాగునీటి విడుదలకు నీటి పారుదల శాఖ ఆదేశాలు జారీ చేసింది.

**జిల్లాలో ప్రధానంగా వరి..**

ప్రస్తుతం నిజామాబాద్ జిల్లాలో ప్రధానంగా వరి పంట సాగవుతుండగా, పంటలు కీలకమైన పొట్టదశలో ఉన్న నేపథ్యంలో సాగునీటి అవసరం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. గుత్ప, అలీసాగర్ ఎత్తిపోతల పథకాల పరిధిలోని ఆయకట్టుకు నిజాంసాగర్ నుంచే నీటిని విడుదల చేసి, రైతులకు సకాలంలో సాగునీరు అందించాలని మంత్రిని కోరారు. అలీసాగర్, గుత్ప లిఫ్ట్‌లకు ప్రతి 10 రోజులకు ఒకసారి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం పంటలకు అత్యంత కీలకమైన దశ కావడంతో తక్షణమే నీటి విడుదల చేపట్టాలని వారు మంత్రిని కోరారు.

**స్పందించిన మంత్రి..**

వారి విజ్ఞప్తిపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించి, సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. ఈ మేరకు అలీసాగర్ ఆయకట్టు పరిధిలోని సుమారు 48 వేల ఎకరాలకు, గుత్ప ఆయకట్టు పరిధిలోని సుమారు 35 వేల ఎకరాలకు కలిపి 83 వేల పైచిలుకు ఎకరాలకు ప్రయోజనం చేకూరేలా నీటిని విడుదల చేయనున్నారు. రోజుకు 1,500 క్యూసెక్కుల చొప్పున 10 రోజుల పాటు నీటిని విడుదల చేసేందుకు నీటిపారుదల శాఖ ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఖరీఫ్‌లో సాగు చేస్తున్న వరి పంటకు అవసరమైన సమయంలో నీరు అందడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.





# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా రామంతాపూర్ లో "వంటా వార్పు"

**రామంతాపూర్, సెప్టెంబర్ 4 ( మన ఈ వార్త):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన "వంటా వార్పు" నిరసన కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని రామంతాపూర్ ,హబ్సిగూడ ,వెంకట్ రెడ్డి నగర్ మూడు డివిషన్ల నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన వంటా వార్పు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు నెలకు 2,500, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి , గంధం నాగేశ్వరరావు,బాబుయాదవ్ ,డాక్టర్ చారి, రజితా రెడ్డి, కాలేరు జై నవీన్ ,వీరేందర్ ,సూరం శంకర్ ,చాంద్ పాషా కొప్పు నర్సింగ్ రావు ,లక్ష్మి ,దినేష్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# ఉప్పల్ శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ఉప్పల్, సెప్టెంబర్ 4 ( మన మీ వార్త):**

ఉప్పల్ శ్రీ సరస్వతీ శిశుమందిర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల మాతాజీల ప్రత్యేక కృషితో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని అలరించారు. విద్యార్థినీ, విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై, శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించేలా ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన చక్కటి సంగీతం, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను అందంగా అలంకరించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. చిన్నారులతో కన్నుల పండుగగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహించడంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉప్పల్ సరస్వతీ శిశుమందిర్ కోశాధికారి ఉప్పోజి బలవంతచారి మాట్లాడుతూ మాతాజీల ప్రత్యేక కృషితో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల వేషధారణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా మారిందన్నారు. చిన్నారుల ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలపై వారికి అవగాహన కల్పించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.







# అమలు చేయని కాంగ్రెస్ హామీలకు నిరసనగా బీఆర్ఎస్ వంటావార్పు..

**(మన మీ వార్త న్యూస్) : సెప్టెంబర్ 04, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-**

అమలు చేయని కాంగ్రెస్ హామీలకు నిరసనగా బీఆర్ఎస్ వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని నిజామాబాద్ ధర్నాచౌక్‌లో నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుపైనే వంటావార్పు చేసి నిరసన చేపట్టారు.



**మాజీ ఎమ్మెల్యే బిగాల ఆధ్వర్యంలో..**

వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమర భేరి మోగించిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్‌కు ప్రత్యామ్నాయంగా హామీలు, కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం, మహిళలకు స్కూటీలు వంటి అనేక హామీలు ఇచ్చిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నుడా మాజీ చైర్మన్? ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్, సత్య ప్రకాష్, గాండ్ల లింగం, నవీద్ ఇక్బాల్, జగత్ రెడ్డి, ప్యాట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూ నగర్‌లో మంచినీటి పైపులైన్ పనులను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్



**రామంతాపూర్, సెప్టెంబర్ 4 ( మన మీ వార్త):**

రామంతాపూర్ డివిజన్ నెహ్రూ నగర్‌లో ప్రజలకు మెరుగైన మంచినీటి సరఫరా అందించేందుకు చేపడుతున్న పైపులైన్ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ రఫీక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పైపులైన్ పనుల పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించి, సంబంధిత వాటర్ వర్క్స్ సిబ్బందితో మాట్లాడారు. పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పైపులైన్ పనుల కారణంగా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నెహ్రూ నగర్ ప్రజలకు నిరంతరంగా, మెరుగైన మంచినీటి సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మహమ్మద్ రఫీక్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ సిబ్బంది కేబుల్ అశోక్, వరలక్ష్మి, లావణ్య రెడ్డి, ఆదినారాయణ, ఎం.డి. నయీమ్, ఎం.డి. షకీల్, స్వామి, సాయి తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలనలో ప్రజలకు ఒరిగిందేమిటి?

----ఆరు గ్యారెంటీలు.. 420 హామీలు.. ప్రజలకు నరకం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






నాచారం, సెప్టెంబర్ 4 ( మన మీ వార్త):

కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 1000 రోజుల పాలనలో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాచారం, హెచ్ఎంటి నగర్ డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, మేడల మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో యూకే సినీప్లెక్స్ వద్ద రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి హాజరై రోడ్డుపై వంటావార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరుతో అధికారంలోకి వచ్చి, ప్రస్తుతం రాష్ట్ర ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని విమర్శించారు.ఒకవైపు హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల నివాసాలను కూల్చివేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు 22-ఏ నిషేధిత జాబితా పేరుతో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న ఇళ్లను సైతం నిషేధిత జాబితాలో చేర్చి ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శ్రీనివాస్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచమ్మ విగ్రహ ప్రతిష్టకు అవనించిన గ్రామ ప్రజలు



పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా నడికుడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో గ్రామస్తుల సహకారంతో పోచమ్మ తల్లి ఆలయ నూతన నిర్మాణం చేపట్టిన సందర్భంగా ఈ నెల 6, 7, 9 తేదీల్లో జరిగే ప్రత్యేక పూజా కార్యక్రమాలు, విగ్రహ ప్రతిష్టాపన మరియు బోనాల పండుగకు రావాలని ఎమ్మెల్య రేవూరి ప్రకాశ్ రెడ్డి మర్యాదపూర్వకంగా సర్పంచ్ కోంగంటి తిరుపతి మరియు ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు.అనంతరం పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి కూడా ఆహ్వానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్నెం మల్లారెడ్డి,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భైరపాక భద్రయ్య, మాజీ సర్పంచ్ రేకుల సతీష్, కమిటీ సభ్యులు చింతిరెడ్డి రాజిరెడ్డి, ఊట్ల మల్లారెడ్డి, సామజీ సురేష్, మాదాసు శ్రీనివాస్, ఆకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా డెయిరీ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



పరకాల ప్రతినిధి మన మీ వార్త

దామెర మండలం కేంద్రంలో నిర్మిస్తున్న పరకాల ఇందిరా మహిళా డెయిరీ నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.డెయిరీ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళిక, స్థల పరిస్థితులు, రహదారి సౌకర్యం తదితర అంశాలను అధికారులతో కలిసి పరిశీలించి,పలు సూచనలు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.రైతులకు పాడి పరిశ్రమ ద్వారా అదనపు ఆదాయ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా డెయిరీని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. డెయిరీ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## చిలుకా నగర్ డివిజన్ లో మర్రిచెట్టు దగ్గర ఘనంగా ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

---ముఖ్య అతిథులుగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందమల పరమేశ్వర్ రెడ్డి,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్

చిలుకా నగర్, సెప్టెంబర్ 4 ( మన మీ వార్త):

చిలుకా నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు మర్రిచెట్టు వద్ద ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందమల పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ మరియు మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కుమారుడు బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ , బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు బింగి అంజయ్య యాదవ్, రాసాల వెంకటేష్ యాదవ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ తో కేకును కట్ చేపించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మర్రిచెట్టు వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీకి చెందిన పెద్దలు, కుటుంబ సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, యూత్ సభ్యులు, క్రైస్తవ మత పెద్దలు పాల్గొని రాజేష్ ముదిరాజును శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై ప్రేమ అభిమానంతో కార్యక్రమానికి వచ్చే శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల నాయకులకు, కాలనీ పెద్దలకు, అన్నా తమ్ముళ్లకు, అక్క చెల్లెళ్లకు, యూత్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## లక్ష్మణ్ చందా మండల కేంద్రం లో కన్నుల పండుగగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ 1000 రోజుల పరిపాలన వారోత్సవాల సందర్బంగా కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు

లక్ష్మణ్ చందా, సెప్టెంబర్04(మన మీ వార్త)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మరియు నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు యువ నాయకులు వెడ్మ బొజ్జు పటేల్, కూచడి శ్రీహరి రావు ఆదేశానుసరం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ 1000 రోజుల ప్రజా పాలన వారోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. లక్ష్మణ్ చందా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొండ్ర నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి వెయ్యి రోజులు పూర్తయిందని సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం చేసుకుంటూ ప్రజాపాలన మన తెలంగాణ రాష్ట్రం లో ఎంతో విజయవంతంగా నడుస్తుందని అన్నారు. వెయ్యి రోజుల్లో మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లెక్కించిన చరిత్ర గృహ జ్యోతి కింద 53 లక్షల కు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు దాదాపు రూపాయలు 12 వేయిల 161 కోట్ల బస్సు చార్జీల ఆదా, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కింద రైతు సంక్షేమం కోసం ఒక కోటి 72 లక్షల కోట్ల వ్యయం, రైతు భరోసా కింద రూపాయలు 36 వేల కోట్ల పైగా పెట్టుబడి సాయం, తొలివిడత 4,50,000 ఇందిరమ్మ ఇండ్లు ఇంటి నిర్మాణం కోసం రూపాయలు ఐదు లక్షల సహాయం, మూడు కోట్ల 38 లక్షల మందికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం పంపిణీ 15 లక్షల 46వేల కొత్త రేషన్ కార్డుల జారి, 22 లక్షలకు పైగా విద్యార్థులకు అల్పాహారం, పాలు, పోషకాహారం కింద 720 కోట్ల నిధులు కేటాయింపు, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 72,000 పైగా ప్రభుత్వ ఉద్యోగాలపరిచి మరియు 7,437 పోలీసు ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు మన ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న వని అన్నారు. ప్రతి పక్ష నాయకులు కొందరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కూడా సహాయం చేస్తుంది అని అంటున్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వలేదు మళ్ళీ మొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో సుమారు 200 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందన్నారు .బిఆర్ఎస్, బిజెపి నాయకులు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల పైన వాళ్లే కావాలని హైకోర్టులో స్టే తీసుకోవచ్చి ప్రభుత్వాన్ని బదనం చేయాలని చూశారు. కానీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ స్టేను ప్రభుత్వం తరపు లాయర్లతో మాట్లాడి పేద బడుకు బలహీన వర్గ ప్రజల కోసం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఎంతో ఉపయోగపడుతున్నావని వారికి వివరించి హైకోర్టులో ఉన్న స్టేను ఎత్తివేసేలా చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, పి ఎస్ చైర్మన్ ఎర్ర రఘునందన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు వోడ్నాల రాజేశ్వర్, మాజీ జెడ్పిటిసి నారా గౌడ్ , తాజా మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, అబ్బిడి ప్రతాపరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు పసుపుల నరేష్, భూధి మహేష్, సంగని రాజు, అయిట్ల సుదర్శన్, ఒడ్నాల వెంకటి, బుర్కముత్యం, రాజేశ్వర్, రమేష్, గంగాధర్, భూమన్న, రజనీకాంత్, నారాయణ, రవీందర్, కేశం రమేష్,గంగారెడ్డి పలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## 20 గంటల్లోనే చైన్ స్నాచింగ్ కేసు ఛేదించిన మేడిపల్లి పోలీసులు

- ఇద్దరు నిందితులు అరెస్టు
- 3 తులాల బంగారు పుస్తెలతాడు, రెండు సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం

మేడిపల్లి సెప్టెంబర్ 4 (మన మీ వార్త)

చెంగిచెర్ల ఆర్టీసీ కాలనీలో మహిళ మెడలో నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లిన ఇద్దరు నిందితులను మేడిపల్లి పోలీసులు 20 గంటల్లోనే అరెస్ట్ చేశారు. ఏసీపీ మోహన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 2న రాత్రి 8.20 గంటలకు ఆర్టీసీ కాలనీ వద్ద చల్లా భారతి (38) నడుచుకుంటూ వెళ్తుండగా.. వెనుక నుంచి వచ్చిన నిందితుడు ఆమె మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కున్నాడు. అనంతరం కొంత దూరంలో బైక్‌పై వేచి ఉన్న తన స్నేహితుడితో కలిసి చెంగిచెర్ల వైపు పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారం ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితులు రాజమండ్రికి చెందిన కంగాల వీవీఎస్‌వీ ప్రసాద్ (39), వృత్తిరీత్యా డ్రైవర్, వరంగల్, నర్సంపేటకు చెందిన అజ్మీరా వెంకటేష్ (24), ప్రైవేట్ ఉద్యోగిగా పోలీసులు తెలిపారు. ఇద్దరూ స్నేహితులు కాగా.. ఆర్థిక ఇబ్బందులతో మహిళలను లక్ష్యంగా చేసుకుని చైన్ స్నాచింగ్‌కు పథకం వేసినట్లు విచారణలో వెల్లడైంది. ఓఎన్ఎన్ యాప్ ద్వారా ద్విచక్ర వాహనం బుక్ చేసుకుని పోచారం, చెంగిచెర్ల తదితర ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుల నుంచి 3 తులాల బంగారు పుస్తెలతాడు, రెండు సెల్‌ఫోన్లు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఉప్పల్ జోన్ డీసీపీ సురేష్ కుమార్ నాయకత్వంలో మేడిపల్లి ఏసీపీ మోహన్ కుమార్ పర్యవేక్షణలో సీఐ జలంధర్ రెడ్డి, డీఎస్ఐ శ్రీనివాస్, ఏఎస్ఐ కే. బాల్ సింగ్, హెడ్ కానిస్టేబుల్ సునీల్, రాము, పీసీలు నవీన్, శ్రీకాంత్, రాజు, మహిపాల్, వినోద్, శివకుమార్, హరిబాబు, విశాలి తదితరులు ఛేదించారు. పోలీసు సిబ్బందిని ఏసీపీ నగదు రివార్డుతో అభినందించారు.






## కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన

- జవహర్ నగర్, చంద్రాపూరి డివిజన్ ల పరిధిలో ఘనంగా బైక్ ర్యాలీ

జవహర్ నగర్ సెప్టెంబర్ 4: (వార్త ప్రతినిధి)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జవహర్ నగర్, చంద్రపురి డివిజన్ ల పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్రహ్మాండమైన బైక్ ర్యాలీని నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు వివిధ అభివృద్ధి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే లక్ష్యంతో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ వేడుకలకు మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు తోటకూర వజ్రేష్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కొటేష్ గౌడ్, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా "ప్రజాపాలన" కొనసాగిస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, గ్రామీణ పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.

ర్యాలీలో డివిజన్ స్థాయి నాయకులు, మున్సిపాల్ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. హస్తం జెండాల హోరుతో, పకడ్బందీగా సాగిన ఈ బైక్ ర్యాలీ అంబేద్కర్ నగర్ నుండి జవహర్ నగర్ అంబేద్కర్ చౌరస్తా వరకు వీధుల్లో సందడి వాతావరణాన్ని నింపింది. కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలకు మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని అత్యంత విజయవంతం చేశారు.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు హాజరైన మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 4 ( మన మీ వార్త):**

ఉప్పల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉప్పల్‌కు చెందిన బిక్కుమల్ల అంజయ్య గుప్తా నివాసంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించి స్వామివారిని భక్తిశ్రద్ధలతో కొలిచారు. ఈ కార్యక్రమంలో బిక్కుమల్ల అంజయ్య గుప్తా, బిక్కుమల్ల రమేష్, చెన్‌రెడ్డి రఘుపతి రెడ్డి, ఈగ ఆంజనేయులు, మోహన్, లింగంపల్లి రామకృష్ణ, జనగాం రామకృష్ణ, అనిల్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుని దర్శించుకుని పూజలు చేశారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు





**చిట్యాల సెప్టెంబర్ 04 (మీవార్త)**

చిట్యాల మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో, కొత్త బస్టాండ్ సమీపంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా హనుమాన్ భజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ తౌటం లక్ష్మీ అంతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని భక్తి గీతాలు, భజనలు నిర్వహించి భక్తులు భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామ ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ , 9వ వార్డు సభ్యులు మైదం శ్రావ్య శ్రీకాంత్ 4వ వార్డు సభ్యులు తౌటం నవీన్ తదితరులు పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భజన మండలి సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను మరింత వైభవంగా నిర్వహిస్తూ భక్తి భావాన్ని, సనాతన సంప్రదాయాలను ప్రజల్లో పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## కార్యకర్తకు అండగా నన్నపునేని నరేందర్ గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు .

**మన మీ వార్త సెప్టెంబర్ 04 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి**



వరంగల్ తూర్పు నియోజకవర్గ సోషల్ మీడియా ఆక్టివ్ కార్యకర్తపై అక్రమ కేసులు బనాయిస్తూ మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఖైదు చేశారు. దాన్ని తీవ్రంగా ఖండిస్తూ వెంటనే తమ కార్యకర్తను విడుదల చేయాలని కోరిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.

## వరంగల్ జిల్లా కార్యకర్తలతో ఎమ్మెల్సీ సారయ్య సమావేశం.

**మన మీ వార్త సెప్టెంబర్ 04 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**



ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సంచలమైన కామెంట్స్
కొండ సురేఖకు సవాలు విసిరిన ఎమ్మెల్సీ సారయ్య.
దమ్ముంటే రాజీనామా చేసి ఇండిపెండెంట్ గా పోటీ చెయ్.
నేను ఇండిపెండెంట్ గా పోటీ చేయడానికి సిద్ధం..
ఇన్ని సంవత్సరాలు ప్రజల రక్తం తాగిన మీరు, ఈరోజు బీసీ కార్డు వాడుకుంటున్నారు. ముఖ్యమంత్రిని తిడితే ఊరుకోను. నీ మీద హై కమాండ్ కి కంప్లైంట్ చేసింది నేనే.
బ్లాక్ మెయిల్ కల్చర్ చేసేది మీరు..250 మూగజీవాలను కాల్చింది ఎవరు.. కాలిపోయిన స్థలం ఎవరు మీద రిజిస్ట్రేషన్ అయ్యి ఉన్నది..

# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ నిరసన..









- పరకాల అంబేద్కర్ సెంటర్లో వంటావార్పు..
- రోడ్డుపైనే మహిళలతో భోజనం చేసిన చల్లా..
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం..
- మహిళలు, వృద్ధులు, విద్యార్థులకు తీరని అన్యాయం.
- చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే.

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**

పరకాల: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరకాల అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన వంటావార్పు కార్యక్రమానికి మహిళలు, వృద్ధులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రోడ్డుపైనే పొయ్యిలు వెలిగించి వంటలు చేసి మహిళలతో కలిసి మాజీ ఎమ్మెల్యే భోజనం చేస్తూ నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా ప్రజలకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాల కింద ఇస్తామన్న తులం బంగారం ఎక్కడుందని ప్రశ్నించారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచిన ఈ పథకాలను నిర్వీర్యం చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పటికీ ఆ హామీని అమలు చేయలేదన్నారు.

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని గొప్పలు చెప్పుకుంటూ.. మరోవైపు పురుషులపై చార్జీల భారం పెంచి కుటుంబాల్లోనే పంచాయతీలు పెట్టే పరిస్థితి తీసుకొచ్చారని చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.

మహిళల రక్షణకు పటిష్టమైన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. ఆ హామీని కూడా పట్టించుకోవడం లేదన్నారు. మహిళా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తామని చెప్పి ఆ హామీని పక్కన పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళా సంఘాలకు నిర్మించిన భవనాలే నేటికీ కనిపిస్తున్నాయని, మహిళా సంఘాల సభ్యులను అడిగితే ఎవరు వారి కోసం పనిచేశారో చెబుతారని అన్నారు.

మహిళా కమిషన్‌ను బలోపేతం చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. మహిళల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కమీషన్ల వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తోందని చల్లా ధర్మారెడ్డి ఘాటుగా విమర్శించారు.

కేసీఆర్ కిట్‌ను మాయం చేసి గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన భరోసాను దూరం చేశారని, మహిళలకు రూ. 2,500 ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. విద్యార్థినులకు ఇస్తామన్న స్కూటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. వృద్ధులకు కేసీఆర్ ప్రభుత్వం అందించిన పెన్షన్లే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేముందని నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, పేదల సంక్షేమాన్ని విస్మరిస్తే ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తుచేస్తూ.. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని చల్లా ధర్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే జీఎస్సార్..

**పరకాల ప్రతినిధి మన మీ వార్త**



భూపాలపల్లి జై శంకర్ జిల్లా. నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో రేగొండ మరియు కొత్తపల్లి గోరి మండలాలకు చెందిన 34 మంది లబ్ధిదారులకు రూ. 11,92,000 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారులి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. అనారోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందిస్తూ వారి భారం తగ్గిస్తోందని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో కవర్ కాని అనేక వ్యాధులకు కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంక్షేమ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని చెప్పారు. పేదల వైద్య ఖర్చులు భారంగా మారకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రజలకు అవసరమైన సహాయం అందించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గ అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం మంజూరు చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు

# హామీలను గాలికి వదిలి సంబరాల

--- బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్.

**చిట్యాల సెప్టెంబర్ 04( మీ వార్త)**



హామీల అమలును గాలికివదిలి సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీని, పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ పార్టీల తీరును ఖండిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు అధికారం కోసం ఆరు గ్యారంటీలు 420 హామీలు 13 డిక్లరేషన్లను, ప్రతి కుటుంబానికి లక్షల రూపాయల ప్రయోజనాలు అంటూ అమలుకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను ఆశ పెట్టి అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చక అడిగినోళ్లను బూతులు తిడుతూ అక్రమ అరెస్టులు చేస్తూ నిర్బంధిస్తూ ప్రజా పాలన అని చెప్పుకోవడానికి ప్రభుత్వానికి సిగ్గుండాలన్నారు.

100 రోజుల్లో అమలు చేస్తాం అని చెప్పి ఇంటింటికీ ఆర్భాటంగా కార్డు పంచిన ఆరు గ్యారంటీల అమలుకే దిక్కు లేదు, 420 హామీలు, రైతు డిక్లరేషన్ బీసీ ఎస్సీ డిక్లరేషన్ల అమలు ఊసే లేదు. హామీలను అటకెక్కించి అవినీతి దోపిడీ దందాకు తెరలేపింది ఈ ప్రభుత్వం. ముఖ్యమంత్రి నుంచి మొదలుకొని అన్ని స్థాయిల్లో అవినీతి రాజ్యమేలుతోంది, హత్యలు అత్యాచారాలతో శాంతి భద్రతలు క్షీణించాయి. రాష్ట్రంలో విద్యార్థులు, నిరుద్యోగులు,రైతులు, ఉద్యోగులు, కార్మికులు ఇలా ప్రతి వర్గం ప్రభుత్వం వంచించింది అనే భావనలో ఉంటే 1000 రోజుల పాలన అని సంబరాలు చేసుకోవడం దుర్మార్గం.

- మహిళలకు నెలకు 2,500 ఎక్కడ?
- వృద్ధులు, వితంతువులకు 4,000 పెన్షన్ ఎక్కడ?
- రైతులకు 15,000 రైతు భరోసా, కౌలు రైతులకు 12,000 మరిచి ఉన్న భరోసానే ఎగ్గొడుతాంది ప్రభుత్వం.
- యువతకు 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ఎక్కడ?
- విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, ఆడా పిల్లలకు స్కూటర్లు ఎక్కడ?
- బీసీలకు లక్ష కోట్లు, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన ప్రత్యేక హామీలు ఎక్కడ?
- ?పేదింట్ల పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఎటుపోయింది?

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రోడ్డు మీదికచ్చి ఒకరిని ఒకరు తిట్టుకొని ప్రజలను తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారు.

ధనిక రాష్ట్రాన్ని పదేళ్లలో అప్పుల పాలు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చిన టిఆర్ఎస్ పార్టీని, లక్షల కోట్ల దోపిడీ చేసిన కేసీఆర్ కుటుంబాన్ని , అమలుకు సాధ్యం కానీ హామీలతో ప్రజలను ఆశ పెట్టి అధికారంలోకి వచ్చి హామీలను గాలికొదిలేసి ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీని అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్న రేవంత్ రెడ్డి కుటుంబానికి ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు.

ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు బీజేపీ పార్టీ ప్రజల సహకారంతో ప్రభుత్వం పై పోరాడుతుందని, ప్రజలను వంచించిన ఈ ప్రజా వంచన పాలనకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు చరమగీతం పాడుతారన్నారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బండారి సమ్మయ్య మండల నాయకులు చిలుక మహేందర్ దానవీని చిన్న కుమార్ చిలుక ప్రణీత్ నూనెటిఅరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కుడా చైర్ పర్సన్ గుండు సుధారాణి

**మన మీ వార్త సెప్టెంబర్ 04 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.**

రేవంత్ సర్కార్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ (కుడా) కు చైర్ పర్సన్ గా గుండు సుధారాణి నియమించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ సారయ్య గుండు సుధారాణి కి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.



# 6 గ్యారెంటీలు...420హామీలు ఇచ్చి మోసం చేసిన కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

## మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి





**బోడుప్పల్ సర్కిల్ సెప్టెంబరు04( మన మీ వార్త):-**

420 హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. 1000 రోజుల పాలనలో ఒక్కో హామీని ఒక్కోసారి మరిచిపోయి ప్రజలను నిలువునా మోసం చేస్తోందని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు, పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలను ఎండగడుతూ వంట--వార్పు, నిరసన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

ఎన్నికల ముందు మహిళల ఓట్ల కోసం హామీల వర్షం కురిపించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను చెత్తబుట్టలో వేసిందని జక్క వెంకట్ రెడ్డి మండిపడ్డారు.

**మహిళలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?**

- ప్రతి మహిళకు నెలకు ?2,500 ఆర్థిక సాయం ఏమైంది?
- కళ్యాణలక్ష్మి పథకంలో తులం బంగారం హామీ ఎక్కడ?
- దివ్యాంగులకు 6000 పింఛన్ ఎక్కడ?
- మహిళలకు స్కూటీలు ఇస్తామన్న హామీ ఏమైంది?
-మహిళల సంక్షేమంపై ఇచ్చిన మిగతా హామీల పరిస్థితి ఏమిటి?
- ఎన్నికల ముందు చెప్పిన మాటలకు.. అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు పొంతన ఎక్కడ?

**అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన నిలదీశారు.**

"ఓట్ల కోసం హామీలు ఇవ్వడం.. అధికారంలోకి వచ్చాక మాట మార్చడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారింది. కానీ తెలంగాణ ప్రజలు అమాయకులు కాదు. ప్రతి హామీని గుర్తుపెట్టుకున్నారు. ప్రతి వైఫల్యాన్ని లెక్కపెడుతున్నారు. 1000 రోజుల పాలనకు ప్రజలే సరైన తీర్పు ఇస్తారు". కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనను ప్రతి ఇంటికీ, ప్రతి వీధికి తీసుకెళ్లి ప్రజలకు వాస్తవాలను వివరించడంతో పాటు.. ప్రభుత్వ వైఫల్యాలపై మరింత ఉధృతంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని జక్క వెంకట్ రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్,ప్రవీన్ రెడ్డి, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, జగన్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాధం, శశిధర్ రెడ్డి, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, సోమేశ్, అక్షిత్, వెంకట్, నారాయణ రెడ్డి, అమర్ పటేల్, తిరుమలేష్, మధు,జమీర్, కిరణ్ గౌడ్, వారికల శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, కైసర్, అనిల్, శ్రీనివాస్, సరస్వతి, కళ్యాణి, లావణ్య, రాజేశ్వరి, లక్ష్మి, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై నిరసన







**చిట్యాల సెప్టెంబర్0 4 (మీవార్త)**

1000 రోజుల కాంగ్రెస్ పాలనపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసనగా వృద్ధులు, వికలాంగులు, మహిళలతో సదస్సు మరియు వంట వార్పు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ....

కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలు, వృద్ధులు, రైతులు, యువత, వికలాంగులు సహా అన్ని వర్గాల ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అయితే 1000 రోజులు గడిచినా ఆ హామీలు అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు.

మహిళలకు రూ.2500 ఆర్థిక సహాయం, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్, రైతులకు రూ.15 వేల రైతు భరోసా వంటి హామీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక వాగ్దానాలను అమలు చేయాలని మాత్రమే ప్రతిపక్షంగా తాము ప్రశ్నిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనకు నిరసనగా వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని 6 గ్యారెంటీలు 420 హామీలు అమలు మాత్రం శూన్యం అనే ప్రజల ఆవేదనను ఫ్లెక్సీల రూపంలో ప్రభుత్వాన్నికి కనువిప్పు కలిగేలా పెడితే, ఫ్లెక్సీలు తొలగిస్తున్నారు. ఫ్లెక్సీలను తొలగించడం ద్వారా ప్రజల ఆలోచనలను అణచివేయలేరని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతును, ప్రజల ఆవేదనను అణచివేయడం సరికాదన్నారు. పోలీసు అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లోనై అతిగా వ్యవహరించవద్దని హెచ్చరించారు. తప్పుడు కేసులతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను భయపెట్టడం సాధ్యం కాదని, భారత రాజ్యాంగం మరియు న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని పేర్కొన్నారు.

భూపాలపల్లి నియోజకవర్గంలో ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మీడియా ప్రతినిధులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాపై జరిగిన దాడి ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తాము పోలీసు అధికారులను కోరామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడిన తెలంగాణ ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.

ప్రస్తుతం మళ్లీ విద్యుత్ కోతలు, సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని విమర్శించారు.

ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏర్పడిన పరిస్థితి అని అన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ ఆరోపణలు చేస్తూ కాలయాపన చేయడం మానుకుని, రైతుల ప్రయోజనాల కోసం వెంటనే పంపులను నడిపించాలని డిమాండ్ చేశారు. గోదావరిలో నీరు ప్రవహిస్తున్నప్పటికి పంపులను ఆన్ చేయకపోవడం వల్ల రైతులు సాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు.

తాము అధికారంలో ఉన్న సమయంలో ఎండాకాలంలో కూడా చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించి పంటలను కాపాడిన చరిత్ర ఉందని గుర్తు చేశారు.

రైతులు ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడే వారు కాదని, కష్టపడి పంటలు పండించుకునే స్వభావం రైతులదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎన్నికల హామీలను అమలు చేయడంతో పాటు, కాళేశ్వరం ప్రాజెక్టు పంపులను నడిపి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.

అదే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో చిట్యాల సర్పంచి తవుటమ్ లక్ష్మీ అత్తయ్య .సొసైటీ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి. మాజీ జెడ్పిటిసిలు గొర్రె సాగర్. జోరుక సదయ్య .మాజీ మార్కెట్ చైర్మన్ కోడారి రమేష్. బి ఆర్ ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు తవ్వటమ్ నవీన్. టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ బాబు. నాయకులు రవీందర్ గౌడ్ .సాద మల్లయ్య .రాజు .రమణాచారి. పాంద్రాల వీరస్వామి. ఆరెపల్లి సమ్మయ్య. కట్కూరి రాజేందర్. చేరాల సదానందం. కాట్రేవుల కుమార్. మొలుగూరి రాకేష్. శ్రీనివాస్. మహిళలు, వృద్ధులు, వికలాంగులు మరియు చిట్యాల,టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారుల సందడి

**కాసిపేట, సెప్టెంబర్ 4: (మన మీ వార్త మండల ప్రతినిధి)**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కాసిపేట మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి శ్రీకృష్ణుడికి నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. జన్మాష్టమి వేడుకల్లో భాగంగా చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారుల వేషధారణలు, నృత్యాలు, భక్తిగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పలు ప్రాంతాల్లో ఉట్టి కొట్టే కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నారుల్లో భక్తిభావంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమన్నారు. వేడుకల్లో భక్తులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## క్రీడల్లో గెలుపోటములు సహజం:



**కమాన్ పూర్** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ అన్నారు.రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ ఒ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఓసీ-1, ఓసీ-2, ఏ.ఎల్.పి వివిధ విభాగాల క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, క్రీడల సమన్వయ కర్త బుర్ల సదానందం, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఊరట

### తీగలగుట్టపల్లి ఆర్వోబీ వద్ద తారు రోడ్డు నిర్మాణం



**కరీంనగర్** : కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ పనుల జాప్యంతో ఇబ్బందులు పడుతున్న కరీంనగర్-చొప్పదండి మార్గం వాహనదారులకు ఊరట లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఆర్వోబీ సమీపంలో రూ.28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో తారు రోడ్డును యుద్ధప్రాతిపదికన నిర్మించారు. ఆర్వోబీ నిర్మాణానికి కాంట్రాక్టర్‌కు 2028 వరకు గడువు ఉండటంతో పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా రహదారి సౌకర్యం కల్పించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేరకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు చర్యలు చేపట్టి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు కొంత ఉపశమనం కలగనుంది.

## అక్రమ ఇసుక రవాణా..

## మూడు ట్రాక్టర్లు పట్టివేత




**కరీంనగర్** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా దుర్శేడు వైపు నుంచి కరీంనగర్‌కు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను తనిఖీ చేయగా, చేగుర్తి ప్రాంతంలోని ఇసుక బాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దీంతో మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## క్యాంపస్‌లో కొట్టుకున్న విద్యార్థులు

**హైదరాబాద్ :** నగరంలోని కూకట్‌పల్లి జేఎన్‌టీయూ యూనివర్సిటీలో విద్యార్థుల మధ్య చెలరేగిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గురువారం రాత్రి క్యాంపస్‌లో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో ఓ విద్యార్థిపై కొందరు వర్సిటీ విద్యార్థులు దాడి చేయడంతో ఈ గొడవ ప్రారంభమైంది. ఆ తర్వాత వివాదం మరింత ముదిరి మంజీరా, గౌతమి హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేసుకునే వరకు వెళ్లింది. యూనివర్సిటీ గేటు బయటకు వెళ్లే క్రమంలో కర్రలతో పరస్పరం దాడులు చేసుకోవడంతో క్యాంపస్ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.ఈ తీవ్ర ఘర్షణలో పలువురు విద్యార్థులు గాయపడగా, వారిని తక్షణమే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే కూకట్‌పల్లి జేఎన్టీయూకి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు.

## ప్రజలే తగిన గుణపాఠం చెపుతారు

కరీంనగర్‌లో బీఆర్ఎస్ 'వంటా వార్పు' నిరసన..

మాజీ మంత్రి గంగుల కమలాకర్ ధ్వజం




**కరీంనగర్** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట శుక్రవారం 'వంటా వార్పు' నిరసన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, గులాబీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు మహిళల పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

**గోదావరిఖని** : కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ధ్వజమెత్తారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి విమర్శించారు. సెప్టెంబర్ 4న గోదావరిఖని మెయిన్ చౌరస్తాలో వంట?వార్పు, మార్కండేయ కాలనీలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ మహిళలకు ప్రతి నెలా ?2,500 ఆర్థిక సాయం, మహాలక్ష్మి పథకం కింద ?2,500, కళ్యాణలక్ష్మి పథకంతో తులం బంగారం, యువతులకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అలాగే మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు.?కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ ? పేద కుటుంబాల ఆడపిల్లల వివాహానికి ఆర్థిక సహాయం అందించి, తల్లిదండ్రులపై వివాహ భారం తగ్గించేందుకు తోడ్పడింది. ఆసరా పింఛన్లు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులకు నెలవారీ ఆర్థిక భరోసా కల్పించింది. కేసీఆర్ కిట్ గర్భిణులు, ప్రసవించిన తల్లులు, నవజాత శిశువుల కోసం నగదు ప్రోత్సాహంతో పాటు అవసరమైన వస్తువులు అందించే కార్యక్రమంగా అమలైంది. అమ్మ ఒడి గర్భిణులకు ప్రభుత్వ ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, సురక్షిత ప్రసవాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేసింది. వీణ/మహిళా స్వయం సహాయక సంఘాలకు మద్దతు మహిళలు సంఘాలుగా ఏర్పడి పొదుపు, రుణాలు, చిన్నతరహా ఉపాధి కార్యకలాపాల ద్వారా ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సహకరించింది. షీ టీమ్స్ మహిళలు, యువతుల భద్రత కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి వేధింపులపై చర్యలకు ప్రాధాన్యం ఇచ్చారు.గురుకులాలు, విద్యా సదుపాయాలు బాలికలు, పేద విద్యార్థినులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించేందుకు గురుకుల విద్యా వ్యవస్థను విస్తరించారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారుగా కాకుండా, కుటుంబానికి ఆర్థిక బలంగా, సమాజంలో గౌరవంగా నిలబెట్టే దిశగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ సంక్షేమ పథకాలను అమలు చేశారని హరీష్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమరభేరి నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మూల విజయ రెడ్డి,తస్నిమ్ భాను, అనుముల కళావతి, పర్ష స్వాతి, బోడకుంట వెంకటలక్ష్మి, శాంతిలక్ష్మి, కృష్ణవేణి, రంగు దుర్గాప్రసాద్, కంకల దేవేందర్, బక్కి కిషన్, యువరాజ్ నేత, సార్ల ఉదయ్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిలో విషాదం



**విజయవాడ** : ఇంద్రకీలాద్రిపై విషాదం చోటుచేసుకుంది. కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఒక మహిళా భక్తురాలు తీవ్ర అస్వస్థతకు గురై మార్గంమధ్యలో మృతి చెందారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం తాడిగడప గ్రామానికి చెందిన కె. పద్మ అనే 61 ఏళ్ల వృద్ధురాలు తన భర్త నాంచారయ్యతో కలిసి దుర్గమ్మ దర్శనం కోసం కొండపైకి వచ్చారు. ఆలయంలో దర్శనం పూర్తయిన అనంతరం, అన్నప్రసాదం స్వీకరించడం కోసం మహామండపం రెండో అంతస్తుకు వెళ్లేందుకు వారు లిఫ్టు వద్దకు చేరుకున్నారు.తమను రెండో అంతస్తులో దింపాలని కోరినప్పటికీ, లిఫ్టు సిబ్బంది వారిని గ్రౌండ్ ఫ్లోర్‌లోనే దింపి.. మెట్ల మార్గంలో పైకి వెళ్లాలని సూచించారు. దీంతో మెట్లు ఎక్కుతున్న క్రమంలో పద్మ తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన ఆలయ సిబ్బంది వెంటనే ఆమెను గ్రౌండ్ ఫ్లోర్‌కు తీసుకువచ్చి, దేవస్థానం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించే యత్నం చేశారు. అయితే మార్గమధ్యలోనే ఆమె మృతిచెందడంతో దుర్గమ్మ సన్నిధిలో విషాదం నెలకొంది. ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు శుక్రవారం ఉదయం భారీగా తరలివచ్చారు. శ్రావణ మాసంలో చివరి శుక్రవారం కావడంతో దుర్గమ్మను దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి క్యూలైన్లలో బారులు తీరారు. ప్రత్యేక పూజలు, దర్శనాల కోసం వచ్చిన భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. దర్శనం కోసం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దుర్గగుడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం నిరంతరాయంగా మంచి నీళ్లు, ఇతర ప్రాథమిక సదుపాయాలను భక్తులకు కల్పించారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రతివర్గం సంతోషంగా ఉన్నారని కౌశిక్ రెడ్డి,బిఆర్ఎస్ ఓర్వలేకపోతున్నారు..వొడితల ప్రణవ్..

- ఎమ్మెల్సీ గా రెండున్నర ఏళ్లలో నువ్వేం తెచ్చావో,ఇంచార్జిగా నేనేం తీసుకొచ్చానో రుజువు చేస్తా,సిద్ధమా..
- సంక్షేమ పథకాలు,అభివృద్ధినీ చూసి బిఆర్ఎస్ నాయకులకు కళ్ళు మండుతున్నాయి.
- ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్నబియ్యం,రైతు భరోసా,రుణమాఫీ,500 బోనస్,ఆరోగ్య శ్రీ పది లక్షలకు పెంపు,లాంటి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ నాయకుల కళ్ళకు కనపడట్లేదా?
- హుజురాబాద్ నియోజవర్గానికి కౌశిక్ రెడ్డి చేసింది ఏం లేదు?.ఉనికి కోసమే దొంగ డ్రామాలు.





మన మీ వార్త హుజూరాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 04

1000 రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయని,అవి చూసి ఓర్వలేక తమ ఉనికి కోల్పోతామనే బీఆర్ఎస్,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..గత ప్రభుత్వం ఉప ఎన్నికల సమయంలో ఇచ్చిన జీవోలు కూడా అమలు చేయని కౌశిక్ రెడ్డి ఇప్పుడు ఇక్కడ ప్రభుత్వం మీద విమర్శలు చేయడం సిగ్గు చేటని అన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి,మహిళల చుట్టే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకువెళ్తున్నామని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడమే కాక దేశంలో ఏ రాష్ట్రంలో లేనట్టుగా సన్నబియ్యం పథకంతో పేద వారి ఆకలి తీరుస్తున్నామని అన్నారు..కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఉన్న రెండున్నర ఏళ్లలో నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు,డబుల్ బెడ్ రూంలు,రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్,సన్న బియ్యం ఇచ్చావో చెప్పాలని, హుజురాబాద్ ఇంచార్జి గా నియోజవర్గానికి 3500 ఇళ్లు,నూతన రేషన్ కార్డులు, నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని,రైతు భరోసా ఇచ్చామనీ,రైతులకు రుణమాఫీ,రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి సన్న బియ్యం అందిస్తున్నామని,నూతన బస్ రూట్స్ కల్పించమని,కమలాపూర్ డబుల్ బెడ్ రూంలు ఇచ్చామని,రాబోయే రోజుల్లో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లతో పాటు హుజురాబాద్ జమ్మికుంట లో డబుల్ బెడ్ రూం ఇళ్లు పేదలకు పంచుతామని అన్నారు..1000 రోజుల్లో ఇన్ని పనులు మేము చేస్తే కళ్ళ ముందు అవి సాక్ష్యాలుగా నిలుస్తున్నాయనీ,ఒక్కసారి కళ్ళుతెరిచి కౌశిక్ రెడ్డి ఇవి చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల నాయకులు పాల్గొన్నారు.

**కమలాపూర్ కు కౌశిక్ రెడ్డి చేసింది ఏం లేదు...**

కమలాపూర్ మండలంలో కౌశిక్ రెడ్డి చేసింది ఏం లేదని,అప్పటి ప్రభుత్వంలో బస్ స్టాండ్ నిర్మాణానికి వచ్చిన నిధులు కూడా కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఇప్పించలేకపోయాడని,ఇప్పుడు మా ప్రభుత్వంలో వాటి నిధులు చేసి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.అలాగే కమలాపూర్ మండలానికి శ్మశాన వాటికకు వచ్చిన నిధులు వీణవంకకు తీసుకువెళ్లాడని ఇది కౌశిక్ రెడ్డి పనితనం అని,కమలాపూర్ లో వైద్యానికి సంబంధించి ఇప్పటికే డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశామని,మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని అన్నారు.కమలాపూర్ మండల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు.

**బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై కవిత మాటలకు సమాధానం చెప్పాలి...**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై కేసిఆర్ బిడ్డ కవిత చేసిన ఆరోపణలకు కౌశిక్ రెడ్డి సమాధానం చెప్పాలని తరువాత కాంగ్రెస్ గురించి మాట్లాడాలని సూచించారు ప్రణవ్...బిఆర్ఎస్ పార్టీపై ఇన్ని ఆరోపణలు చేసిన కనీసం వాటికి సమాధానం చెప్పే స్థాయిలో బిఆర్ఎస్ నాయకులు లేరని దీని బట్టి చూస్తే 10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎంత అవినీతి జరిగిందో అర్థం అవుతుందని అన్నారు.

# హిందువులకు ముఖ్యమైన పండుగలలో అత్యంత విశిష్టతను సంతరించుకున్న పండుగ శ్రీ కృష్ణజన్మాష్టమి.

మన మీ వార్త సెప్టెంబర్ 04 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

సనాతన ధర్మాచరణకు పథనిర్దేశనం చేసేందుకు భారతయుద్ధంలో అర్జునిని ముందు పెట్టుకొని సమస్త మానవాళికి గీతోపదేశం చేసిన జగద్గురువు శ్రీ కృష్ణుని జన్మదినం జన్మాష్టమి అని జయంతి అని రెండు విధములు. అష్టమీద్వేధా జన్మాష్టమీ జయంతీ చేతి తత్రాద్యాకేవలాష్టమీ యేన కుర్వంతి జానంతః కృష్ణజన్మాష్టమీవ్రతమ్

తే భవంతి నరాః ప్రాజ్ఞవ్యాలా వ్యాఘ్రాశ్చ కాననే ॥స్కందపురాణే॥

రోహిణీ నక్షత్ర రహితమైనది జన్మాష్టమీ, రోహిణీ నక్షత్రయుక్తమైన అష్టమి జయంతి. తెలిసియు జన్మాష్టమి చేయనివారు సర్పములుగను, పులులుగనూ జన్మించి అరణ్యమున సంచరింతురని స్కాందపురాణము చెబుతోంది. రోహిణి లేకపోయిననూ అష్టమి నాటి రాత్రి పూజ చేయవలయునని పురాణాంతరమున గలదు. శ్రావణ బహుళ అష్టమియందు అష్టమి వ్రతము చేయనివాడు రాక్షసుడగునని భవిష్యపురాణమునందు గలదు. అందుచే కేవలాష్టమి యందు ఉపవాసము చేయవలయును. ఈ కృష్ణాష్టమి రోహిణితో కూడిన జయంతి యగునని ఆ దినమున ప్రయత్న పూర్వకముగ ఉపవాసము చేయవలెనని వహ్నిపురాణమున గలదు. అష్టమి రోహిణితో రాత్రింబవళ్ళు కలియక ముహూర్త మాత్రము కలిసియున్ననూ ఆ దినమునందు ఉపవాసము చేయవలయునని వశిష్ట సంహితయందు కలదు. చంద్రోదయము పిమ్మట అర్ధరాత్రి సమయమున అష్టమి రోహిణితో గలసిన స్నానము చేసి పూజ చేయవలయునని విష్ణు ధర్మోత్తర పురాణమునందు గలదు. ఈ వ్రతము చేయక పోవుటవలన దోషము కలుగుతుందని చెప్పుటవలన ఇది నిత్యము, ప్రతి సంవత్సరము ఈ వ్రతము చేయని స్త్రీ సర్పజన్మను పొందునని స్కాందమున ద్విరుక్తి చెప్పబడినది. జన్మాష్టమి వ్రతము చేసినవారి గృహమున, చేయించిన వారి గృహమున లక్ష్మి శాశ్వతముగా నుండునని మదన రత్నమునందు స్కాందమునందు గూడ ఫలము చెప్పబడినది. జయంతి వ్రతము నిత్యముకామ్యము గూడ అగుచున్నది. ఓ పూజ్యుడాజయము కొరకు మోక్షముకొరకు ధర్మము కొరకు అర్థము కొరకు ఈ వ్రతము చేయుము. ఈ వ్రతము అతి దుర్లభములైన ఫలములనీయగలదు అని స్కాంద పురాణమున ఫలశ్రుతి వినబడుటవలన కామ్యగుచున్నది. ఈ వ్రతము చేయనివారు నరకమున బాధలు పొందుదురని నిందాశ్రుతి యుండుట వలన నిత్యమగుచున్నది. ఈ పూజకు రాత్రియే ముఖ్యకాలము, అష్టమిగాని శివరాత్రిగాని అర్ధరాత్రము వరకు వ్యాపించనిచో పూర్వపు దినమున గ్రహించవలయును అని మాధవీయమునగలదు.

అష్టమి రోహిణితో గూడిన దినమున అర్ధరాత్రియందు విష్ణుపూజ చేసినవారికి మూడు జన్మల పాపముపోవునని భవిష్యమునందు గలదు. రోహిణీ నక్షత్రముతో గూడిన అష్టమి నాటి అర్ధరాత్రి యందు భగవంతుడు స్వయముగ నుద్భవించుటచేనది మ్యుకాలమని వశిష్ఠ సంహిత యందుగలదు. తిథి అష్టదోషములను నక్షత్రము నాలుగు దోషములను హరించునదగుటచే తిథ్యంతము నందు నక్షత్రాంతము నందు పారణ చేయవలయునని బ్రహ్మవైవర్తమున గలదు. తిథ్యంతము నక్షత్రాంతము వేరువేరుగ నుండిన అర్ధ రాత్రము నందు గాని రెండవ రోజున గానీ పారణ చేయలయునని హేమాద్రి యందు చెప్పుట వలన అర్ధరాత్రమునగాని తిథ్యంతమునందు గాని నక్షత్రాంతమున గాని పారణ చేయుట ముఖ్యము. పూజా విషయమై హేమాద్రియందు భవిష్యమునందు వివరముగ చెప్పబడినది.

అష్టమినాడు నదియందు తిలలతో స్నానము చేయవలయును. అలంకృతమైన గృహమున దేవకీదేవి సూతికాగృహము సిద్ధము చేయవలయును. శక్తిననుసరించి బంగారము, వెండి మొదలగు ఎనిమిది లోహములలో దేనితోనైనను దేవకీ ప్రతిమను చేయవలయును. అట్లు కుదరనిచో ముగ్గుతో వేయవలయును. మంచము నందు ప్రసవించిన దేవకిని పరుండబెట్టవలయును. ఒక ప్రక్కన పాలుతాగుచున్న బాలకృష్ణుని పరుండబెట్ట వలయును. ఒక వైపున యశోదకు మంచము కల్పించవలయును. కశ్యపుడు వసుదేవునిగను అదితి దేవకిగను శేషుడు బలభద్రుడుగను భూదేవత యశోదగను జన్మించిరి. దక్షప్రజాపతి నందునిగను బ్రహ్మ గర్గునిగను జన్మించిరి. అచ్చట ఎద్దు, ఏనుగు, శస్త్రములు ధరించిన దానవుల బొమ్మలు వేయవలయును. యమున మొదలుగునవి చిత్రించవలయును తరువాత పూజించవలయును. పిమ్మట పద్మమున కూర్చొని విష్ణువును పూజించుచున్న లక్ష్మిని పూజించవలయును. శంఖముతో నీటిని గ్రహించి ఈ క్రింది మంత్రమును చదువుచూ చంద్రునకర్ఘ్యము నీయవలయును. అటులనే దేవకికి అర్ఘ్యమీయవలయును. ప్రతి యామము నందు పూజ చేసి మరునాడు బ్రాహ్మణులకు భోజనము పెట్టవలయును. పిమ్మట ఓం నయోవాసుదేవాయ అనుమంత్రముతో ఉద్వాసన చెప్పవలయును. ఈ






కృష్ణాష్టమిని ప్రతి మాసమునందు చేసినవారి సమస్త వాంఛలు నెరవేరునని మదనరత్నమునందు స్కాందపురాణమునందు గలదు. పై ప్రమాణముల మేరకు సకలజనుల శ్రేయస్సును కాంక్షించి లోకకళ్యాణార్థము చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరమునందలి శ్రీ భద్రకాళీ దేవస్థానములో శాస్త్ర విధిననుసరించి ప్రతి సంవత్సరమువలనే ఈ సంవత్సరం తేది: 04-09-2026న శ్రీకృష్ణ జన్మాష్టమి వ్రతము అత్యంత వైభవముగా ఆచరింపబడింది. ఈ సందర్భంగా విష్ణు పంచాన యాగము నిర్వహించారు. ఉదయమే భక్తులచే ఉపవాస దీక్షకు సంకల్పం చేయబడింది. ఉదయం నుండి శ్రీ కృష్ణ నామ స్మరణమును అవధరిస్తూ యాగాన్ని భక్తులు తిలకిస్తూ ఉంటారు. ఉదయం గం॥ 4-00ల నుండి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి నిత్యాహ్నికం యధావిధిగా జరుపబడి విశేష కార్యక్రమం కృష్ణజన్మాష్టమి వ్రతాచరణకు అమ్మవారి అనుజ్ఞ తీసుకొని వ్రతారంభం జరిపారు. సాయంతన పూజ గం॥ 6-00లకు పూర్తిచేసి అమ్మవారిని శ్రీకృష్ణుడిగా అలంకరించి విశేష పూజాదికములు నిర్వహించారు. అమ్మవారిని కృష్ణుడిగా అలంకరించడానికి దాదాపు గంట సమయం పట్టింది. అలంకరణ పూర్తికాగానే సాయంకాలం గం॥ 8-30ని॥లకు శ్రీకృష్ణరూపంలో ఉన్న అమ్మవారికి విశేష పూజాదికములు జరిపి 21 రకాల భోగములను నివేదించారు. పూజానంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిపారు.

ఈరోజు శుక్రవారం కూడా కావడంతో ఉదయం నుండే భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు. ఈరోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి-నీలిమ దంపతులు మరియు వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీమతి శ్వేత ఐపీఎస్ తదితరులు ఉన్నారు. పూజానంతరం ప్రముఖులకు మహదాశీర్వచం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

రామల సునీత
కార్యనిర్వాహణాధికారి

## ఇంద్రకీలాద్రిలో విషాదం

**విజయవాడ** : ఇంద్రకీలాద్రిపై విషాదం చోటుచేసుకుంది. కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చిన ఒక మహిళా భక్తురాలు తీవ్ర అస్వస్థతకు గురై మార్గంమధ్యలో మృతి చెందారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం తాడిగడప గ్రామానికి చెందిన కె. పద్మ అనే 61 ఏళ్ల వృద్ధురాలు తన భర్త నాంచారయ్యతో కలిసి దుర్గమ్మ దర్శనం కోసం కొండపైకి వచ్చారు. ఆలయంలో దర్శనం పూర్తయిన అనంతరం, అన్నప్రసాదం స్వీకరించడం కోసం మహామండపం రెండో అంతస్తుకు వెళ్లేందుకు వారు లిఫ్టు వద్దకు చేరుకున్నారు.తమను రెండో అంతస్తులో దింపాలని కోరినప్పటికీ, లిఫ్టు సిబ్బంది వారిని గ్రౌండ్ ఫ్లోర్‌లోనే దింపి.. మెట్ల మార్గంలో పైకి వెళ్లాలని సూచించారు. దీంతో మెట్లు ఎక్కుతున్న క్రమంలో పద్మ తీవ్ర అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. గమనించిన ఆలయ సిబ్బంది వెంటనే ఆమెను గ్రౌండ్ ఫ్లోర్‌కు తీసుకువచ్చి, దేవస్థానం అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించే యత్నం చేశారు. అయితే మార్గమధ్యలోనే ఆమె మృతిచెందడంతో దుర్గమ్మ సన్నిధిలో విషాదం నెలకొంది. ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు శుక్రవారం ఉదయం భారీగా తరలివచ్చారు. శ్రావణ మాసంలో చివరి శుక్రవారం కావడంతో దుర్గమ్మను దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే భక్తులు భారీగా తరలివచ్చి క్యూలైన్లలో బారులు తీరారు. ప్రత్యేక పూజలు, దర్శనాల కోసం వచ్చిన భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. దర్శనం కోసం ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దుర్గగుడి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.



# నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



నేపాల్‌ను అతలాకుతలం చేసిన ఆకస్మిక వరద ఊళ్లకు ఊళ్లను ఊడ్చేసింది. ఈ పెను విపత్తులో భారతీయులు కూడా మరణించారు. ఈ క్రమంలో తమ ఆత్మీయుల జాడ తెలియక దేశంలోని అనేక కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. బురద, శిథిలాల నుంచి వెలికితీస్తున్న మృతదేహాలను గుర్తించడం నేపాల్ అధికారులకు పెద్ద సవాల్‌గా మారిన తరుణంలో కేంద్రం? కీలక నిర్ణయం తీసుకుంది. గల్లంతు అయిన వారి ఆచూకీ కోసం, దొరికిన మృతదేహాల గుర్తింపు కోసం సాయం చేయాలని కేంద్ర విదేశాంగ శాఖ నిర్ణయించింది. వరదల్లో చనిపోయిన వారి మృతదేహాలను గుర్తించేందుకు డీఎన్‌ఏ పరీక్షలు కీలకంగా మారాయి.

దేశంలోని కేంద్ర, రాష్ట్ర స్థాయి ఫోరెన్సిక్ ల్యాబ్‌ల ద్వారా డీఎన్‌ఏ ప్రొఫైలింగ్ సేవలను ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నట్లు ఎంఈఏ పేర్కొంది. నేపాల్‌లో గల్లంతైన వారి బంధువులు అంటే తండ్రి, తల్లి, కుమారుడు, కుమార్తె లేదా తోబుట్టువులు ప్రస్తుతం భారత్?లో నివసిస్తుంటే, వారు ఈ సేవలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపింది. సమీప బంధువుల నుంచి డీఎన్?ఏ నమూనాలను సేకరించి, వాటి ఆధారంగా డీఎన్‌ఏ ప్రొఫైల్‌ను సిద్ధం చేయాలని వెల్లడించింది. అలా నేపాల్లో గుర్తుతెలియని మృతదేహాలను డీఎన్‌ఏతో పోల్చడం ద్వారా వారి గుర్తింపు నిర్ధారించే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది.

**ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు**

ఈ డీఎన్‌ఏ ప్రొఫైలింగ్ కోసం దేశంలోని వివిధ ఫోరెన్సిక్ సంస్థల సేవలను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీస్ (సీఎఫ్?ఎస్?ఎల్?), స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీస్ (ఎస్?ఎఫ్?ఎస్?ఎల్?), నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీ (ఎన్?ఎఫ్?ఎస్?యూ) ప్రయోగశాలల్లో ఈ సేవలు పొందవచ్చని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అలాగే డీఎన్‌ఏ ప్రొఫైలింగ్ సామర్థ్యం కలిగిన ఎన్?ఏబీఎల్ గుర్తింపు పొందిన ప్రయోగశాలల్లోనూ ఈ పరీక్షలు నిర్వహించవచ్చని తెలిపింది. వరదల్లో గల్లంతైన తమ కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ సదుపాయం ఎంతో ఉపయోగపడనుంది.

**ఆటోసోమల్ ఎస్‌టీఆర్ డీఎన్‌ఏ ప్రొఫైలింగ్**

నేపాల్ పోలీసుల సూచనల మేరకు, అక్కడ అమలులో ఉన్న నిబంధనలకు అనుగుణంగా 'ఆటోసోమల్ ఎస్‌టీఆర్ డీఎన్‌ఏ ప్రొఫైలింగ్' విధానాన్ని ఇక్కడ అనుసరిస్తున్నారు. దీని ద్వారా తీసిన ప్రొఫైల్స్ అత్యంత కచ్చితమైన ఫలితాలను ఇస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మొత్తం ప్రక్రియను సులువు చేయడానికి, ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేయడానికి నేపాల్ ప్రభుత్వం ప్రత్యేకంగా ం977 9841 6160 95 హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి ఉంచింది. భారత్‌లోని ల్యాబ్‌లలో రూపొందించిన డీఎన్‌ఏ ప్రొఫైల్స్‌ను, నేపాల్ అధికారులు కోరిన విధంగా ఎఱఖఏశీఎఱఅఏఅజూఖ్రీజూశ్రీ్‌ఱఏ.ఇశీఱ.అజూ ఈమెయిల్ ఐడీకి పంపాల్సి ఉంటుంది. అక్కడ లభ్యమైన మృతదేహాల డీఎన్‌ఏ నమూనాలతో వీటిని సరిపోల్చి చూస్తారు. అలాగే, నేపాల్‌లోని భారత రాయబార కార్యాలయం ఈ మొత్తం ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తుంది. డీఎన్‌ఏ ప్రొఫైల్ కాపీని ఈమెయిల్‌కు కూడా పంపాలని ఎంఈఏ స్పష్టం చేసింది.

**1,259కు చేరిన మృతుల సంఖ్య**

ఇదిలా ఉండగా నేపాల్‌లో గత వారం సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా మృతుల సంఖ్య భారీగా పెరిగింది. ప్రభావిత ప్రాంతాల నుంచి సహాయక బృందాలు మరిన్ని మృతదేహాలను వెలికితీస్తుండటంతో, మృతుల సంఖ్య కనీసం 1,259కు చేరినట్లు నేపాల్ అధికారులు తెలిపారు. అత్యవసర సహాయక బృందాలు ఇప్పటివరకు 12 వేల మందికిపైగా ప్రజలను రక్షించినట్లు సమాచారం. అయినప్పటికీ గాలింపు, సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. సుమారు 5 వేల మంది ఆచూకీ ఇప్పటికీ తెలియలేదు.

# జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ–ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో–ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం ఈవోఎస్–05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది.

రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువజామున 2గంటల 55నిమిషాలకు జీఎస్ఎల్వీ–ఎఫ్17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం ఈవోఎస్–05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్–జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల బరువు ఉన్న ఈవోఎస్–05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది.

వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన,ూ్ూ–జ62 రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన,ూ్ూ–జ 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత +ూ్ూ–ఖీ17 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది.

**తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే**

మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరీక్షలను, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్–05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్–05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు.

"ఈ ఏడాది మేం మరో 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ఎల్‌వీఎమ్–03 నావిగేషన్ ఉపగ్రహ ప్రయోగాన్ని కూడా చేపట్టాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. దీనితోపాటు ఇదే క్యాలెండర్ సంవత్సరంలో గగన్‌యాన్ మానవరహిత వాహకనౌక ప్రయోగాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా 6ప్రయోగాలను లక్ష్యంగా పెట్టుకున్నాం."

**ఇస్రో శాస్త్రవేత్తలకు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అభినందనలు**

జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్–05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద ఫీలోట్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన దేశం బలపడుతోంది' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు.

# ఇండిగో విమానానికి తప్పిన పెను ప్రమాదం

శ్రీనగర్ విమానాశ్రయంలో ఒక ఇండిగో విమానానికి పెను ప్రమాదం తప్పింది. ఆరో నంబరు బే పై విమానాన్ని పార్కింగ్ చేస్తుండగా అది ప్రమాదవశాత్తూ ఒక సాంకేతిక స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదృష్టవశాత్తూ విమానంలోని ప్రయాణికులకు, సిబ్బందికి ఎలాంటి గాయాలు కాలేదు. అయితే విమానం ముందు భాగం దెబ్బతిన్నట్లు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (్ూూ×) తెలిపింది. ఆ విమానం ఈ ఉదయం ముంబయి నుంచి శ్రీనగర్‌కు ప్రయాణించినట్లు పేర్కొంది. ఈ ఘటన తర్వాత విమానం మాన్యువల్ మెట్లపై నుంచి ప్రయాణికులను విమానాశ్రయ సిబ్బంది సురక్షితంగా కిందకు దింపారు. అనంతరం విమానాశ్రయంలో విమాన రాకపోకలను అనుమతించారు. ఈ ఘటనపై ఇంకా విచారణ జరుగుతోందని, ప్రమాద కారణాలను విశ్లేషిస్తున్నట్లు ఏఏఐ వెల్లడించింది. "2026 సెప్టెంబర్ 4న నవీ ముంబయి నుంచి శ్రీనగర్‌కు వెళ్తున్న ఇండిగో విమానం 6ఱ 225 శ్రీనగర్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయిన తర్వాత పార్కింగ్ సమయంలో ఒక స్తంభాన్ని ఢీకొట్టింది. ఇందులో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రయాణికులు, సిబ్బంది అందరూ సురక్షితంగా విమానం నుంచి దిగిపోయారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాం. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టాం. అవసరమైన మరమ్మతుల కోసం విమానాన్ని నిలిపివేశాం. అవసరమైన అనుమతులు పొందిన తర్వాత కార్యకలాపాలను తిరిగి ప్రారంభిస్తాం." అని ప్రతినిధి తెలిపారు. షెడ్యూల్ ప్రకారమే విమానాల రాకపోకలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రయాణీకులం దరికీ సురక్షితమైన, భద్రమైన, సమర్థవంతమైన కార్యకలాపాలను అందించడానికి శ్రీనగర్ విమానాశ్రయం కట్టుబడి ఉందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అంతకుముందు మంగళవారం గాల్లో ఉన్న సమయంలో ఇండిగో విమానం ఇంజిన్‌లో సమస్య తలెత్తింది. ఫలితంగా గోవా నుంచి ఢిల్లీ బయలుదేరిన విమానాన్ని అత్యవసర ల్యాండింగ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 220 మంది ప్రయాణికులు ఉన్నారు. ఉదయం 9:16 గంటలకు ఇండిగో విమానం గోవా నుంచి ఢిల్లీ వెళు న్న సమయంలో ఓ ఇంజిన్‌లో సమస్య తలెత్తినట్లు గుర్తించిన పైలట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (్గాజ)కు సమాచారం ఇచ్చారు. దీంతో గోవా ఎయిర్‌పోర్టులో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. విమానాన్ని వెనక్కి మళ్లించిన పైలట్లు విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం మరో విమానంలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చారు. ఇదిలా ఉండగా, ఆగస్టు 31న సౌదీ అరేబియాలోని దమామ్ నుంచి ఢిల్లీకి వస్తున్న ఎయిర్?ఇండియా విమానం అహ్మదాబాద్‌లో అత్యవసరంగా దిగింది. విమానంలో బాంబు ఉందంటూ రాసి ఉన్న ఓ టిష్యూ పేపర్‌ను విమాన సిబ్బంది గుర్తించారు. దీంతో అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని అహ్మదాబాద్‌కు మళ్లించారు. ఆ సమయంలో విమానంలో 32 మంది ఉన్నారు. భద్రతా సంస్థలు విమానాన్ని తనిఖీ చేశాయని, అనుమానాస్పదంగా ఏమీ కనిపించలేదని పోలీసులు తెలిపారు. తాజాగా దీనిపై ఎయిర్‌ఇండియా ఎక్స్?ప్రెస్? గురువారం ప్రకటన విడుదల చేసింది. విమానానికి సంబంధించిన భద్రతాపరమైన సంఘటనపై చట్ట అమలు సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని తెలిపింది. ఈ దర్యాప్తులో సంబంధిత సంస్థలకు తాము పూర్తి సహకారం అందిస్తున్నామని చెప్పింది. ప్రయాణికులు, సిబ్బంది, కార్యకలాపాల భద్రతకు భంగం కలిగించే అవకాశం ఉన్న ఎలాంటి ప్రవర్తననైనా ఖండిస్తున్నామని పేర్కొంది. "మేము చేసిన ఫిర్యాదు మేరకు 2026 ఆగస్టు 31న దమ్మామ్ నుంచి ఢిల్లీకి వెళ్తున్న మా విమానానికి సంబంధించిన భద్రతా పరమైన ఘటనపై భద్రతా సంస్థలు దర్యాప్తు చేస్తున్నారు.

## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..



దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్టుకు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద విద్యార్థుల నిరసనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థులు, నిరసనకారులపై పోలీసులు దాడి చేయడం బాధాకరం అని, ఈ ఘటన ఆయనకు తీవ్ర ఆందోళన కలిగించిందని అన్నారు. ఢిల్లీ వైస్రాయ్ హాల్‌లో మాజీ కార్యదర్శి యశోవర్ధన్ ఆజాద్ రచించిన 'పోలీసింగ్ ది రిపబ్లిక్' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న జస్టిస్ భుయాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం. అది మనందరినీ దిగ్భ్రాంతికి గురి చేస్తుంది' అని భుయాన్ అన్నారు. కాగా, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ పి. చిదంబరం, మహారాష్ట్ర మాజీ డీజీపీ డి. శివానందన్ తదితరులు పాల్గొన్నారు.

**ఇన్‌ఫ్లుయెన్సర్ అరెస్ట్**

మరోవైపు, ఇదే నిరసనల సమయంలో ఓ విద్యార్థిని తండ్రిపై దాడికి పాల్పడినట్లు ప్రకటించుకున్న ఇన్‌ఫ్లుయెన్సర్ స్వతంత్ర భరద్వాజ్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బులందర్‌షహర్‌లో అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై హత్యాయత్నం, ఎజ, ఎ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు తెలిసింది. అంతకుముందు భరద్వాజ్‌పై చర్యలు తీసుకోవాలంటూ కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధులు నిరసనకు దిగారు. పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ బయట కూర్చొని ఢిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నిరసనలో జఖీు కన్వీనర్లు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా, ఆజాద్ సమాజ్ పార్టీ చీఫ్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ తదితరులు పాల్గొన్నారు.

జులై 20న జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసన చేపట్టగా విద్యార్థిని నిషు ఆజాద్ తండ్రి సంజయ్ కుమార్‌పై దుండగులు దాడి చేశారు. ఈ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. సంజయ్ కుమార్ పై తానే దాడి చేసి తల పగలగొట్టినట్లు ఇన్ ఫ్లుయెన్సర్ భరద్వాజ్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. పలువురు రాజకీయ నాయకులతో తనకు సంబంధాలున్నందునే తాను జైలుకు వెళ్లకుండా బయట ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా ఇన్ ఫ్లుయెన్సర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీజేపీ ప్రతినిధులు నిరసనకు దిగారు.

## 'నేరస్థులు బహిరంగంగా ఎలా తిరుగుతున్నారు?'

ఒక వీడియో, దానిపై మొదలైన వివాదం, ఆ తర్వాత ఆరోపణలు– ప్రత్యారోపణలు ఇప్పుడు అదే వ్యవహారం పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దారితీసింది. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జరిగిన నిరసనలో కార్యకర్త నిషు ఆజాద్ తండ్రి సంజయ్‌పై దాడి జరిగిందన్న ఆరోపణల నేపథ్యంలో స్వతంత్ర భారద్వాజ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కాక్రోచ్ జనతా పార్టీ నేతలు పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. నిషు ఆజాద్‌, ఆమె తండ్రి సంజయ్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జఖీు ప్రతినిధులు పోలీసులను కలిశారు. పార్టీ అధికార ప్రతినిధులు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకా పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేపట్టారు. పరిస్థితి తీవ్రత దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు. ఈ ఘటనకు సంబంధించిన కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జఖీు నేతలు డిమాండ్ చేశారు.

**'నేరస్థులు బహిరంగంగా ఎలా తిరుగుతున్నారు?'**

పోలీస్ స్టేషన్ వద్ద మాట్లాడిన ఆశుతోష్ రంకా, జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఘటనలో సంజయ్‌పై దాడి జరిగిందని ఆరోపించారు. న్యాయం కోసం వాలా కాలంగా ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు నేరానికి సంబంధించిన విషయాలను బహిరంగంగా చెబుతున్న పరిస్థితి వచ్చిందని విమర్శించారు. సంజయ్‌పై దాడి ఘటనలో హత్యాయత్నం కేసు నమోదు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు. సౌరవ్ దాస్ కూడా ఢిల్లీ పోలీసుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. నేరస్థులు ఢిల్లీలో బహిరంగంగా ఎందుకు తిరుగుతున్నారంటూ ప్రశ్నించారు. జఖీు నిరసన సందర్భంగా కొంతమందిపై దాడి చేశామని కొందరు బహిరంగంగానే చెబుతున్నారని ఆరోపించారు. అమ్మాయిలను కూడా బెదిరిస్తున్నారని అన్నారు. ఈ వ్యవహారంలో పోలీసులు సమాధానం చెప్పాల్సి ఉంటుందని, తాము వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్) ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్ కూడా మద్దతు తెలిపారు.

**వైరల్ వీడియోతో మొదలైన వివాదం**

మొత్తం వ్యవహారానికి కారణం ఒక వైరల్ పాడ్‌కాస్ట్ వీడియో. జంతర్‌మంతర్‌లో జరిగిన ఘటన గురించి స్వతంత్ర భారద్వాజ్ మాట్లాడినట్లు చెబుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. సంజయ్‌పై దాడి చేసినప్పటికీ రాజకీయ పలుకుబడితో జైలుకు వెళ్లలేదన్న భావన కలిగించే వ్యాఖ్యలు అందులో ఉన్నాయని జఖీు నేతలు ఆరోపిస్తున్నారు. వీడియో వైరల్ కావడంతో వివాదం మరింత ముదిరింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా పలువురు ప్రతిపక్ష నేతలు ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ నిషు ఆజాద్‌కు మద్దతుగా నిలిచారు. ఢిల్లీ పోలీసుల తీరుపై కూడా ప్రశ్నలు సంధించారు. అయితే వైరల్ వీడియోపై స్వతంత్ర భారద్వాజ్ మరో విధంగా స్పందించారు. తాను సంజయ్‌పై దాడి చేయలేదని, ఆ సమయంలో ఆత్మరక్షణ కోసం మాత్రమే చర్య తీసుకున్నానని వివరణ ఇచ్చారు. తనను 10 నుంచి 15 మంది చుట్టుముట్టారని, అక్కడి నుంచి బయటపడేందుకు ఆత్మరక్షణకు పాల్పడినట్లు చెప్పారు. తాను అలా చేయకపోతే మూక దాడికి గురయ్యే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు.

మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం



# విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు

తెలుగురాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని ప్రాజెక్టుల నుంచి దిగువకు విడుదల చేయొద్దని పేర్కొంది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలంది. రెండు రాష్ట్రాల(ఏపీ, తెలంగాణ) నీటి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఉమ్మడి జలాశయాల్లో నీరు తక్కువగా ఉన్నందువల్ల పొదుపుగా వాడుకోవాలని సూచన చేసింది. కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాలని విభజన చట్టం నిర్దేశిస్తోందని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

కృష్ణా జలాల అంశంపై ప్రతిష్టంభన వీడలేదు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పూర్తి స్థాయి బోర్డు సమావేశంలో తేల్చాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లోని నీటి నిల్వలపై చర్చించేందుకు హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.




**కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిన ఏపీ :**

శ్రీశైలం నుంచి తెలంగాణ విద్యుదుత్పత్తిపై కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. విద్యుదుత్పత్తికి వాడటం వల్ల నిల్వలు వేగంగా తగ్గుతున్నాయని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేఆర్ఎంబీ స్పందించి తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శికి కృష్ణా బోర్డు లేఖ రాసింది. విభజన చట్టంలోని నిబంధనలు ప్రస్తావించింది. విద్యుత్ అవసరాలతో పోలిస్తే సాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. సాగునీటి అవసరాల కంటే తాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపింది. విభజన చట్టం నిబంధనలను గౌరవించి, అమలుచేయాలంది. ముఖ్యంగా తాగునీటి అవసరాలు కాపాడాలని తెలంగాణను కోరింది. తాగునీటి అవసరాలు రక్షించాలని ఇప్పటికే పలుసార్లు చెప్పామని లేఖలో పేర్కొంది.

**మరోసారి భిన్నాభిప్రాయాలు :**

కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కాంబోజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నరసింహమూర్తితో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రస్తుత నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, శ్రీశైలం--నాగార్జునసాగర్ జలాశయాల పరిస్థితి, నీటి విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. కృష్ణా జలాల పంపిణీపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**వాడీవేడిగా కేఆర్ఎంబీ సమావేశం :**

రెండు రాష్ట్రాలు తమ వాదనలు బలంగా వినిపించడంతో సమావేశాలు వాడివేడిగా సాగింది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సహా ఇతర మార్గాల ద్వారా ఎక్కువ నీటిని తరలించుకుంటున్నారని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. శ్రీశైలం వద్ద తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తి చేసి దిగువకు నీటిని వాడుకుంటున్నారని ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నీటి వాటా విషయంలో ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలకే కట్టుబడటంతో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఈ అంశాలను సెప్టెంబర్ నాలుగో వారంలో నిర్వహించే బోర్డు పూర్తి స్థాయి సమావేశంలో విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

**పాత నిష్పత్తి సరికాదని వాదన :**

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో పంచాలని తెలంగాణ కోరింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పాత 66:34 నిష్పత్తిని అమలు చేయడం సరికాదని తెలంగాణ వాదించింది. రాష్ట్ర అవసరాల దృష్ట్యా తెలంగాణకు మొత్తం 200 టీఎంసీల నీరు అవసరమని, అందుకు అనుగుణంగా నీటి కేటాయింపులు చేయాలని కోరినట్లు రమేశ్ బాబు తెలిపారు. 66:34 నిష్పత్తిని గత మూడేళ్లుగా తెలంగాణ అంగీకరించడం లేదు. పోతిరెడ్డిపాడు నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ నీటిని తరలిస్తోంది, ప్రస్తుతం వెలిగొండ నుంచి కూడా నీటిని తీసుకుంటోంది. ఈ అంశాలన్నింటినీ సెప్టెంబర్ నాలుగో వారంలో జరిగే కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో సమగ్రంగా చర్చిస్తాం – రమేశ్ బాబు, తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్

**ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు :**

త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. 66:34 నిష్పత్తి ప్రకారం తెలంగాణ, ఏపీకి నీటి విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని తాము కోరినట్లు చెప్పారు. వచ్చే ఆగస్టు వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాల కోసం 104 టీఎంసీల నీరు అవసరమని కోరినట్లు వెల్లడించారు.

తెలంగాణ 200 టీఎంసీల నీటిని కోరింది, ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు. తెలంగాణకు అవసరం లేకున్నా శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా తీసుకుంటున్న నీరు మా రాష్ట్ర వాటా నుంచే తీసుకుంటున్నాం, ఎవరి వాటాను అడగడం లేదు – నరసింహమూర్తి, ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్

# కొండా రాజకీయం... ఇప్పుడే మొదలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం పెద్ద చర్చగా మారింది. మంత్రి పదవిలో ఉన్న సురేఖను సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ నుంచి తప్పించారు. గవర్నర్ కూడా దీనికి ఆమోదం తెలిపారు. ఆ తర్వాత కొండా సురేఖ శాఖలు సీఎం దగ్గరకు చేరాయి. విమర్శలు, వివరణలు, రిపోర్టుల తర్జనభర్జన తర్వాత.. కొండా సురేఖ ఎపిసోడ్‌కు ఎండ్ కార్డ్ పడింది.. దీంతో ఒక్కసారిగా కొండా కుటుంబం రాజకీయ భవిష్యత్తుపై చర్చ మొదలైంది. ఈ గొడవ ఒక్కరోజులో మొదలైంది కాదు. కొండా సురేఖ కూతురు సుష్మిత పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేయడంతో అసలు గొడవ మొదలైంది. ముఖ్యంగా పరకాల సీటు విషయంలోనే కొండా కుటుంబానికి, రేవంత్‌రెడ్డి వర్గానికి మధ్య దూరం పెరిగిందనే చర్చ ఉందిపరకాల సీటు విషయంలో సుష్మితకు ఆసక్తి ఉందనే వార్తలు వచ్చాయి. కానీ అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే మళ్లీ ముందుకు తీసుకెళ్తామని రేవంత్‌రెడ్డి చెప్పడంతో సమస్య మరింత పెరిగింది. సురేఖ మాత్రం కూతురు చేసిన మాటలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని చెబుతున్నారు. కూతురు పెద్దదైందని, ఆమె మాటలకు తాను బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆమె వాదిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పెద్దలు మాత్రం పార్టీ విషయంలో క్రమశిక్షణ తప్పక పాటించాల్సిందే అన్న చందంగా వ్యవహరించారు. పరకాల పేరు ఈ గొడవలో పదేపదే వినిపించడం వెనుక రాజకీయ లెక్క ఉంది. కొండా కుటుంబానికి వరంగల్ ప్రాంతంలో చాలా ఏళ్లుగా రాజకీయ పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో రేవంత్‌రెడ్డి అక్కడ తనకు నమ్మకమైన నాయకులను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఇద్దరి దారులు వేర్వేరుగా కనిపించడంతో దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. సురేఖ కూడా తనను ప్రభుత్వం పక్కన పెడుతోందని గతంలో కొన్ని సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారనే వార్తలు వచ్చాయి. అందుకే కూతురు చేసిన వ్యాఖ్యలు ఒక్కటే కారణం కాదని, ముందే కొంత దూరం పెరిగి ఉండొచ్చని రాజకీయంగా చర్చ జరుగుతోంది. అయితే ఇది రాజకీయ అంచనా మాత్రమే. కొండా సురేఖ కూడా మౌనంగా ఉండలేదు. తనను కావాలనే పక్కన పెట్టారని, తనపై కుట్ర జరిగిందని ఆమె ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులపై కూడా ఆమె ఆరోపణలు చేశారు. అయితే ఇవన్నీ సురేఖ చేసిన ఆరోపణలే. వాటిని నిజమని నిర్ధారించే ఆధారాలు బయటకు రాలేదు. కాంగ్రెస్ మాత్రం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ముందుకు వెళ్లింది. దీంతో మంత్రి పదవి పోయింది. ఇక్కడే అసలు రాజకీయం కనిపిస్తోంది. ఇది కేవలం ఒక మంత్రి పదవి పోయిన వ్యవహారం మాత్రమే కాదు. పార్టీలో ఎవరికి ఎంత బలం ఉంది, ఎవరితో ఎవరు కలిసి నడుస్తున్నారు, వచ్చే ఎన్నికల నాటికి ఎవరి మాట ఎంత వరకు చెల్లుతుంది అన్న లెక్కలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన ఆరోపణలు కూడా కలకలం రేపాయి. డబ్బుల పంపకానికి సంబంధించిన



గొడవ వల్లే సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు. అవినీతి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని కూడా ఆయన అన్నారు. అయితే రాజాసింగ్ చెప్పింది ఆరోపణ మాత్రమే. దానికి ఇప్పటివరకు బలమైన ఆధారం బయటకు రాలేదు. సురేఖ కూడా తనపై అలాంటి ఆరోపణలు లేవని చెబుతున్నారు. కాబట్టి ఈ మాటలను రాజకీయ ఆరోపణలుగానే చూడాలి. సురేఖను తప్పించిన తర్వాత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన పదవుల్లో బీసీ మహిళలకు చోటు కల్పించింది. గద్వాల్ విజయలక్ష్మి, నేరెళ్ల శారద, జీ. సుధారాణిలకు కీలక బాధ్యతలు ఇచ్చారు. ఈ మార్పులను కొందరు రాజకీయంగా చూస్తున్నారు. బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఏర్పడే ప్రభావాన్ని సర్దుబాటు చేసే ప్రయత్నంగా కొందరు భావిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇదే కారణంతో ఈ నియామకాలు చేసిందని అధికారికంగా చెప్పలేదు. తెలంగాణలో మంత్రి పదవిలో ఉండగానే బయటకు వెళ్లాల్సి వచ్చిన సందర్భాలు గతంలోను ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో 2015లో తాటికొండ రాజయ్యను మంత్రి పదవి నుంచి తప్పించారు. ఆ తర్వాత 2021లో ఈటల రాజేందర్‌ను కూడా కేబినెట్ నుంచి తొలగించారు. ఈటలపై భూముల విషయంలో ఆరోపణలు రావడంతో ఆయన శాఖను తీసుకుని, ఆ తర్వాత కేబినెట్ నుంచి బయటకు పంపారు. ఈ ఆరోపణలను ఈటల ఖండించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కూడా ఆయన అప్పట్లో చెప్పారు. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం కూడా అదే వరుసలో మరో రాజకీయ ఘటనగా మారింది. అయితే మూడు ఘటనలకు మూడు వేర్వేరు కారణాలు ఉన్నాయి. అందుకే వాటిని ఒకే గాటన కట్టడం సరికాదు. మంత్రి పదవి పోయిందంటే కొండా కుటుంబం రాజకీయంగా అయిపోయిందని చెప్పలేం. వరంగల్ ప్రాంతంలో కొండా కుటుంబానికి ఇంకా పరిచయాలు, అనుచరులు ఉన్నారు. సురేఖకు కూడా తనకంటూ రాజకీయ బలం ఉంది. అందుకే ఇప్పుడు అందరి చూపు కొండా కుటుంబం తర్వాత ఏం చేస్తుందనే దానిపైనే ఉంది. కాంగ్రెస్‌లోనే ఉండి ముందుకు వెళ్తారా, కొంతకాలం మౌనంగా ఉంటారా, లేక మరో దారి చూసుకుంటారా అన్నది కాలమే చెప్పాలి. మొత్తానికి కూతురు చేసిన వ్యాఖ్యలతో మొదలైన గొడవ, పరకాల సీటు దగ్గర పెరిగిన దూరం, పార్టీలో పెరిగిన గ్యాప్, చివరకు మంత్రి పదవి పోయే వరకు వెళ్లింది. కానీ ఇంతటితో కొండా సురేఖ రాజకీయ కథ ముగియలేదు. కుర్చీ పోయింది. ఇక కొండా కుటుంబం వేసే తర్వాతి అడుగే తెలంగాణ రాజకీయాల్లో అసలు ఆసక్తికరమైన అంశంగా మారనుంది.

## నిర్మాణాల నాణ్యతలో రాజీపడొద్దు

-మొదటిపేజీ తరువాయి

పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశం**

అనంతరం మద్దూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బులతో భూమిని సీఎం కొనుగోలు చేశారు. అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. ఆనాడు ముందుకొచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**హకీంపేట్ ఎడ్యుకేషన్ పనులపై ఆరా**

దౌలతాబాద్ మండలం గోకఫసల్వాద్ చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**అధికారులకు దిశానిర్దేశం**

430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారు..?



-మొదటిపేజీ తరువాయి

అధికార పార్టీలకు మద్దతునిస్తూ ఒవైసీ సోదరులు బాగుపడుతున్నారే తప్పితే.. వాళ్ల వల్ల ఏ ఒక్క ముస్లిం జీవితం బాగుపడలేదు. బెంగాల్‌లో మమతా బెనర్జీ దేశ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించినట్లే.. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలోకి చొరబాటుదారులను, రోహింగ్యాలను తీసుకొస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో కూడా ఏ స్థాయిలో దోచుకున్నారో వారి కుటుంబసభ్యులే చెబుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఫ్యామిలీ, కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ రాష్ట్రాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు" అని రామచందర్‌రావు అన్నారు.

## మంత్రుల్లో కొత్త టెన్షన్!

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. అలాగే ఆమెను తొలగించడంతో కేబినెట్‌లో ముగ్గురికి అవకాశం లభించనుంది. అయితే సురేఖ స్థానంలో మహిళకే చాన్స్ ఇవ్వాలని రేవంత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పలువురి పేర్లు తెర మీదకు వస్తున్నాయి. అయితే కేబినెట్‌లో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయడంతోపాటు.. కొందరు మంత్రుల శాఖలు మార్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరందుకుంది. మంత్రుల్లో మరికొందరిని తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించే అంశంపైనా అధిష్ఠానం, సీఎం మధ్య చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అధిష్ఠాన నేతలతో భేటీల సందర్భంగా ఆయా అంశాలపై ఆయన, సీనియర్ మంత్రులు చర్చించినట్లు సమాచారం. రెండ్రోజుల పాటు సొంతూరిలో పర్యటించనున్న సీఎం రేవంత్.. సీనియర్ మంత్రులతో మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. దీంతో ప్రస్తుత మంత్రుల్లో ఎవరికి పదవులు ఉంటాయో.. ఎవరికి శాఖలు మారతాయోనన్న టెన్షన్ నెలకొంది. మరోవైపు మంత్రి పదవుల కోసం పలువురు ఆశావహ ఎమ్మెల్యేలు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. కొత్తగా ఎవరికి అవకాశం ఇవ్వాలి? సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను ఎలా సర్దుబాటు చేయాలి? అనే అంశాలపైనా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో కేబినెట్ విస్తరణా.. పూర్తిస్థాయి ప్రక్షాళనా.. లేక రెండూ కలిపి చేస్తారా? అన్నదే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

## కల చెదిరింది...

**వరంగల్ :** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు ప్రారంభం కానున్నాయి. రాజీనామా చేసి ఉంటే పార్టీలో పరిస్థితులు మారాకా మంచి రోజులు వస్తాయని అనుకునేవారు. కానీ హైకమండ్ ను సైతం ధిక్కరించడంతో ఉద్వాసన తప్పలేదు. స్వయంగా ముఖ్యమంత్రి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం, పార్టీ క్రమశిక్షణను ఖాతరు చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చింది. బర్తరఫ్ తర్వాత ఇక కాంగ్రెస్ గూటిలో ఆత్మాభిమానంతో కొనసాగడం కొండా కుటుంబానికి ఏమాత్రం సాధ్యం కాదనే భావన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. హైకమాండ్ వద్ద తమ వాదనను వినిపించేందుకు ఢిల్లీకి వెళ్లి ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. క్రమశిక్షణా ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన ఏఐసీసీ పెద్దలు సైతం వీరి విషయంలో ఎలాంటి ఉపశమనం ఇవ్వడానికి నిరాకరించారు. సంక్షోభం తలెత్తిన ప్రారంభ దశలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొండా సురేఖ స్వయంగా రాఖీ కట్టి వివాదానికి తెరదించే అవకాశాన్ని అందిపుచ్చుకున్నప్పటికీ, ఆ తర్వాత కూడా ఆమె శైలిలో మార్పు రాలేదు. ఏ దశలోనూ పరిస్థితిని చక్కదిద్దుకునేందుకు, డ్యామేజ్ కంట్రోల్ చేసేందుకు కొండా దంపతులు ప్రయత్నించకపోగా.. రోజురోజుకూ ఘర్షణాత్మక వైఖరిని ప్రదర్శిస్తూ పార్టీ అధినాయకత్వంతోనే తెగతెంపులు చేసుకునే స్థాయికి వివాదాన్ని తెచ్చుకున్నారు. కొండా దంపతుల రాజకీయ గతాన్ని పరిశీలిస్తే ఎక్కడా కూడా రాజీపడే తత్వం వారికి కనిపించదు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనూ, ఆ తర్వాత బీఆర్ఎస్‌లోనూ అధిష్ఠానాలతో విభేదించే బయటకు వచ్చారు. తాజాగా కాంగ్రెస్‌లో కూడా తమ పాత ధోరణినే కొనసాగించి సొంత కాళ్లపై గొడ్డలి వేసుకున్నారు. కేబినెట్ నుంచి తప్పించిన వెంటనే వరంగల్ జిల్లాలో ప్రత్యామ్నాయంగా గుండు సుధారాణి, ఇతర బీసీ నేతలను రేవంత్ రెడ్డి తెరపైకి తీసుకురావడంతో క్షేత్రస్థాయిలోనూ కొండా కుటుంబానికి పట్టు సడలే ప్రమాదం ఏర్పడింది. దీంతో సొంత పార్టీలోనే ఉంటూ రాజకీయంగా మనుగడ సాగించడం వారికి దాదాపు అసాధ్యంగా మారింది. ఈ పరిస్థితుల్లో తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, వరంగల్ కోటపై పట్టు నిలుపుకోవడానికి కొండా దంపతులు కొత్త రాజకీయ గమ్యాన్ని వెతుక్కోక తప్పని పరిస్థితి ఏర్పడింది. వారి ఎదుట మిగిలి ఉన్న ఏకైక బలమైన ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీ మాత్రమే. తెలంగాణలో దూకుడుగా వెళ్తున్న బీజేపీ కూడా ఉమ్మడి వరంగల్‌లో బలమైన మాస్ లీడర్ల కోసం చూస్తున్న వేళ.. కొండా మురళి, సురేఖల చేరిక వైపు అడుగులు పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్‌కు రాంరాం చెప్పి కాషాయ కండువా కప్పుకోవడమే వారి తదుపరి రాజకీయ అస్త్రం అవుతుందన్న చర్చలు జోరందుకున్నాయి

# సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాంను విజయవంతం చేయాలి

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం**



**కరీంనగర్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల నిర్విరామ సేవా ప్రయాణాన్ని, దేశాభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని , వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈనెల 17 నుండి అక్టోబర్ 17 వరకు చేపట్టిన 'సేవా సంకల్ప అభియాన్' ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. కరీంనగర్‌లోని శుభమంగళ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రోజున 'సేవా సంకల్ప అభియాన్' జిల్లా కార్యశాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన సాయిని మల్లేశం పార్టీ శ్రేణులకు సేవా సంకల్పయాన్ ప్రోగ్రాం కు సంబంధించి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. ప్రధాని మోదీ రాజకీయ జీవితాన్ని, ఆయన అంకితభావాన్ని కార్యకర్తలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన సూచించారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం కోసం సేవా సంకల్పంతో నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సునీల్ రావు, సీనియర్ నాయకులు, మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కన్నబోయిన ఓదెలు మాట్లాడుతూ వికసిత్ భారత్ 2047 సంకల్పాన్ని నెరవేర్చడానికి ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ సూచించిన, నిర్దేశించిన ప్రతీ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా సాయిని మల్లేశం సూచించారు. సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా జాతీయ, రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు పోలింగ్ బూత్ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ ప్రోగ్రాం కో కన్వీనర్ సంఘ నరేష్, గుంజేటి శివ , సుగుర్తి జగదీశ్వర చారి , జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , వైద రామానుజనీ, పుప్పాల రఘు , దండు కొమురయ్య , కరివేద మహీపాల్ రెడ్డి, అలివేలు సమ్మిరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు నిర్మల రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతే గంగారెడ్డి , ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ లతోపాటు మండల , జోన్ అధ్యక్షులు, సేవా సంకల్ప్ అభియాన్ మండల కన్వీనర్లు కో కన్వీనర్లు,కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారెడ్డి నిర్వేదం



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తనను తప్పించబడటంపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి చిన్నారెడ్డి మండిపడ్డారు. ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన నాటి నుంచి తాము ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నామని, క్రమశిక్షణతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన తనను 'ఒక్క పోటుతో కూల్చేశారని' ఆవేదన వ్యక్తం చేశారు. పదవి నుంచి తొలగించిన అనంతరం వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలంలోని తన సొంతూరు జయన్న తిరుమలాపురంలోని వ్యవసాయ క్షేత్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రస్తుతం పార్టీలో తలెత్తిన ఈ సమస్యలకు, తనపై జరిగిన చర్యలకు ఎంపీ, పీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి మాత్రమే ప్రధాన కారణమని చిన్నారెడ్డి నేరుగా ఆరోపించారు. స్థానిక పరిణామాల నేపథ్యంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఫిర్యాదు ఆధారంగా మల్లు రవి ఏకపక్షంగా వ్యవహరించారని మండిపడ్డారు. మాజీ మంత్రి కొండా సురేఖ ఆమె బర్తరఫ్ వేళ అధిష్ఠానంతో మాట్లాడేందుకు ఢిల్లీకి వెళ్లినా ఫలితం దక్కలేదని... అందుకే తన పరిస్థితి కూడా అలాగే మారుతుందనే ఉద్దేశంతో తాను ఢిల్లీకి కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు కానీ వెళ్లేందుకు ప్రయత్నించలేదని స్పష్టం చేశారు.పార్టీలో వి.హనుమంతరావు తర్వాత అత్యంత సీనియర్ నాయకుడిని తానేనని చిన్నారెడ్డి గుర్తుచేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 42 మంది ఎమ్మెల్యేలతో వనపర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహించి, సంతకాల సేకరణతో ఉద్యమానికి ఊపిరి పోసిన చరిత్ర తనదని పేర్కొన్నారు. తనకు పదవి ఇచ్చేటప్పుడే ఉత్తర్వుల్లో ఎలాంటి నిర్దిష్ట కాలపరిమితి విధింపు లేకుండా 'తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు' మాత్రమే అని ఇచ్చారని, పైగా కేబినెట్ హోదా ఉన్నప్పుడే తాను ప్రోటోకాల్ సదుపాయాలను వదులుకున్నానని చెప్పారు. తన కుమారుడికి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రిని ఎప్పుడూ కోరలేదని, పదవి ఉన్నా లేకున్నా తన వ్యక్తిగత గౌరవం తనకు ఉంటుందని, భవిష్యత్తు కార్యాచరణపై కార్యకర్తలతో చర్చించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటానని వెల్లడించారు.

# ఈఓఎస్ శాటిలైట్ సక్సెస్



**హైదరాబాద్ :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో విజయాన్ని అందుకుంది. రక్షణ, విపత్తు నిర్వహణ రరంగాల్లో అత్యంత కీలకమైన ఈఓఎస్–05 (జీశాట్ 1ఏ) శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించింది సత్తా చాటింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం (షార్) రెండవ ప్రయోగ వేదిక నుంచి శుక్రవారం (సెప్టెంబర్ 4) తెల్లవారుజామున 2:55 గంటలకు జీఎస్ఎల్వీ–ఎఫ్17 వాహకనౌక నింగిలోకి దూసుకెళ్ళింది. సరిగ్గా 18 నిమిషాల వ్యవధిలో అంటే 3 గంటల 13 నిమిషాలకు 2,367 కేజీల బరువున్న జీశాట్ 1ఏ ఉపగ్రహాన్ని రాకెట్ అత్యంత కచ్చితత్వంతో సబ్–జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. 51.7 మీటర్ల ఎత్తు, 420.5 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్‌తో చేపట్టిన ఇస్రో శాస్త్రవేత్తలు జీఎస్ఎల్వీ సిరీస్‌లో చేసిన 19వ ప్రయోగం ఇది అని తెలిపారు. ఈఓఎస్–05 ఉపగ్రహం భూస్థిర కక్ష్యలో ఉంటూనే మొత్తం దక్షిణాసియాను ఒకే ఫ్రేమ్‌లో, ప్రతి 10 నిమిషాలకు ఒకసారి భారత ఉపఖండాన్ని మొత్తం ఫొటో తీయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. సాధారణంగా సన్ సింక్రోనస్ ఆర్బిట్, లో ఎర్త్ ఆర్బిట్‌లో ఉండే ఉపగ్రహాలు ఒక ఏరియాను ఫొటో తీసేందుకు రోజుల నుంచి వారాలపాటు టైమ్ తీసుకుంటాయి. లేటెస్ట్ శాటిలైట్ మాత్రం నిమిషాల వ్యవధిలో అద్భుతమైన ఫొటోలు తీయగలదు. ఇందులో అమర్చిన ఎంఎక్స్–వీఎన్ఆర్ పేలోడ్ ఒక పిక్సెల్‌కు 42 మీటర్ల స్పేషియల్ రిజల్యూషన్‌ను అందిస్తుంది. భూస్థిర కక్ష్యలో ఇంతటి అత్యుత్తమ రిజల్యూషన్ కలిగిన కెమెరాను కలిగిన ప్రపంచంలోనే తొలి ఉపగ్రహంగా ఈఓఎస్ 05 శాటిలైట్ నిలిచింది. ప్రస్తుతం ఉన్న ఇస్రో సామర్థ్యం కంటే దీని పిక్సెల్ డెన్సిటీ 567 రెట్లు మెరుగ్గా ఉంటుంది. ఇస్రో చేసిన ఈ తాజా ప్రయోగం దేశ భద్రత, విపత్తుల నిర్వహణలో గేమ్ ఛేంజర్‌గా మారనుందని చెప్పవచ్చు. సరిహద్దుల్లో శత్రు దేశాల సైనిక స్థావరాలను అత్యంత సులువుగా పసిగట్టడంతో పాటు, వరదలు, తుపాన్లు, కార్చిచ్చుల వంటి విపత్తుల తీవ్రతను రియల్– టైమ్‌లో అంచనా వేయడానికి శాటిలైట్ తోడ్పడుతుంది. అలాగే పంటల ఆరోగ్యం, అటవీ ప్రాంతాలు, నీటి వనరులలో కాలుష్యం, ఖనిజ సంపద వివరాలను దీనిలోని హైపర్, మల్టీ స్పెక్ట్రల్ కెమెరాలు గుర్తించి వివరాలు అందిస్తాయని ఇస్రో శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 2021 ఆగస్టులో చేసినా ప్రయోగం సక్సెస్ కాలేదు. కానీ ఇస్రో శాస్త్రవేత్తలు పట్టు విడవకుండా ప్రయత్నించి విజయం సాధించి దేశం గర్వించేలా చేశారు. గతంలో జీఎస్ఎల్వీ–ఎఫ్10 వైఫల్యం వల్ల జీశాట్–1 శాటిలైట్ కక్ష్యను చేరుకోలేకపోయింది. ఇస్రో మరింత మెరుగైన టెక్నాలజీతో ఈఓఎస్–05ను ప్రయోగించి విజయాన్ని అందుకుని సత్తా చాటింది. కాగా, ఈ ప్రయోగం చేస్తున్న సమయానికి కుండపోత వర్షం కురుస్తోంది. అయినప్పటికీ లాంచ్ వ్యూ గ్యాలరీకి 1,500 మంది వరకు వచ్చిన సందర్శకులు వానలో తడుస్తూనే ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించి ఇస్రో శాస్త్రవేత్తలను ఉత్సాహపరిచారు. దేశాన్ని గర్వించేలా చేసిన ప్రయోగాన్ని వీక్షిస్తూ చప్పట్లతో ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

# స్వదేశీ 'కామికేజ్'కు మరో బలం

**మ్యూనిషన్స్ ఇండియా?డ్రోగో ఏరోస్పేస్ మధ్య కీలక ఒప్పందం**

**లోయిటరింగ్ మ్యూనిషన్, యూఏవీ వ్యవస్థల అభివృద్ధికి ఎంవోయూవార్‌హెడ్ సాంకేతికతలో ఎంఐఎల్ నైపుణ్యం..**

**యూఏవీ రూపకల్పనలో డ్రోగో ఏరోస్పేస్ సామర్థ్యం**

**హైదరాబాద్ :** భారత రక్షణ రంగంలో స్వదేశీ సాంకేతికతకు మరింత ఊతమిచ్చే కీలక పరిణామం చోటుచేసుకుంది. రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డిఫెన్స్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ (డీపీఎస్‌యూ) అయిన ×మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ (ఎంఐఎల్)×తో డ్రోగో ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసే మానవరహిత వైమానిక వాహనాలు (యూఏవీలు), లోయిటరింగ్ మ్యూనిషన్ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధి, సమీకరణపై రెండు సంస్థలు ఇక నుంచి కలిసి పనిచేయనున్నాయి. ఈ ఒప్పందంపై డ్రోగో ఏరోస్పేస్ నుంచి డ్రోగో ఏరోస్పేస్ వ్యవస్థాపకుడు, సీఈఓ యశ్వంత్ బొంతు ,ఎం ఐ ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుమార్ వైభవ్ గౌర్ పూణే లో శుక్రవారం సంతకాలు చేశారు. రెండు సంస్థల నైపుణ్యాలు ఒక్కటిగా..ఈ భాగస్వామ్యంలో డ్రోగో ఏరోస్పేస్ యూఏవీ ప్లాట్‌ఫామ్ రూపకల్పన, అభివృద్ధి, తయారీతో పాటు సంబంధిత ఖాళీ పేలోడ్ హార్డ్‌వేర్ అభివృద్ధిపై ప్రధానంగా దృష్టి సారించనుంది. మరోవైపు ఎంఐఎల్ తనకు ఉన్న రక్షణ మందుగుండు సామగ్రి, వార్‌హెడ్ సాంకేతికతలోని నైపుణ్యాన్ని అందించనుంది.ఎంఐఎల్ భారత ప్రభుత్వ యాజమాన్యంలోని రక్షణ రంగ తయారీ సంస్థ. దీని ప్రధాన కార్యాలయం పూణేలో ఉంది. 2021 లో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డ్‌ను ఏడు వేర్వేరు ప్రభుత్వ రంగ సంస్థలుగా పునర్నిర్మించినపుడు దీన్ని స్థాపించారు. భారత సాయుధ దళాలు, విదేశీ మిలిటరీలు, దేశీయ పౌర అవసరాల కోసం ఇక్కడ మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలు, రాకెట్లు, బాంబులను తయారు చేస్తారు. మ్యూనిషన్స్ డిజైన్, పేలుడు పదార్థ వ్యవస్థలు, పేలోడ్ ఫిల్లింగ్, ఫ్యూజింగ్, మాడ్యులర్ మ్యూనిషన్ అభివృద్ధి వంటి విభాగాల్లో ఎంఐఎల్ తన సాంకేతిక సామర్థ్యాన్ని ఒప్పందంలో భాగంగా వినియోగించనుంది.

## క్రీడల్లో గెలుపోటములు సహజం:



**కమాన్ పూర్** క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ అన్నారు.రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ ఌ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఓసీ–1, ఓసీ–2, ఏ.ఎల్.పి వివిధ విభాగాల క్రీడాకారుల మధ్య ఇంటర్ డిపార్టుమెంటల్ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఏరియా నాణ్యత విభాగాధిపతి యండి.ఆసిఫ్ యాసిన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాలన్నారు. అంతేకాకుండా రీజినల్ స్థాయి, కంపెనీ స్థాయి, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి మన ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్ రెడ్డి, గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, క్రీడల సమన్వయ కర్త బుర్ల సదానందం, ఇతర నిర్వాహకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఊరట

**తీగలగుట్టపల్లి ఆర్వోబీ వద్ద తారు రోడ్డు నిర్మాణం**



**కరీంనగర్ :** కరీంనగర్‌లోని తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ పనుల జాప్యంతో ఇబ్బందులు పడుతున్న కరీంనగర్–చొప్పదండి మార్గం వాహనదారులకు ఊరట లభించింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో ఆర్వోబీ సమీపంలో రూ.28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో తారు రోడ్డును యుద్ధప్రాతిపదికన నిర్మించారు. ఆర్వోబీ నిర్మాణానికి కాంట్రాక్టర్‌కు 2028 వరకు గడువు ఉండటంతో పనులు కొనసాగుతున్న నేపథ్యంలో, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా రహదారి సౌకర్యం కల్పించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచన మేరకు మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు చర్యలు చేపట్టి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులకు కొంత ఉపశమనం కలగనుంది.

## అక్రమ ఇసుక రవాణా..

## మూడు ట్రాక్టర్లు పట్టివేత





**కరీంనగర్** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా దుర్శేడు వైపు నుంచి కరీంనగర్‌కు ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను తనిఖీ చేయగా, చేగుర్తి ప్రాంతంలోని ఇసుక బాగు నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. దీంతో మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## క్యాంపస్‌లో కొట్టుకున్న విద్యార్థులు

**హైదరాబాద్ :** నగరంలోని కూకట్‌పల్లి జేఎన్‌టీయూ యూనివర్సిటీలో విద్యార్థుల మధ్య చెలరేగిన ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గురువారం రాత్రి క్యాంపస్‌లో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో ఓ విద్యార్థిపై కొందరు వర్సిటీ విద్యార్థులు దాడి చేయడంతో ఈ గొడవ ప్రారంభమైంది. ఆ తర్వాత వివాదం మరింత ముదిరి మంజీరా, గౌతమి హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేసుకునే వరకు వెళ్లింది. యూనివర్సిటీ గేటు బయటకు వెళ్లే క్రమంలో కర్రలతో పరస్పరం దాడులు చేసుకోవడంతో క్యాంపస్ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.ఈ తీవ్ర ఘర్షణలో పలువురు విద్యార్థులు గాయపడగా, వారిని తక్షణమే చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే కూకట్‌పల్లి జేఎన్టీయూకి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు.

## బిజినెస్

### లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్.. సెన్సెక్స్ 362 పాయింట్లు లాభం



భారత స్టాక్ మార్కెట్ శుక్రవారం లాభాల్లో ముగిసింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 362 పాయింట్లు పెరగగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 24 పాయింట్లు పెరిగింది. దీంతో నాలుగు రోజులుగా సాగిన నష్టాలకు శుక్రవారం బ్రేక్ పడింది. సెన్సెక్స్ ఉదయం 531.88 పాయింట్ల పెరుగుదలతో 76,684.74 వద్ద ప్రారంభమైంది. నిఫ్టీ 78.25 పాయింట్ల పెరుగుదలతో 23,951.70 వద్ద ప్రారంభమైంది. చివరకు సెన్సెక్స్ 362.57 పాయింట్ల లాభంతో 76,515.43 వద్ద, నిఫ్టీ 24.25 పాయింట్ల లాభంతో 23,897.70 వద్ద ముగిసింది. బ్రాడర్ మార్కెట్లో నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 విలువ 0.25 శాతం నష్టపోగా, నిఫ్టీ మైక్రోక్యాప్ 250 కూడా 0.67 శాతం నష్టపోయింది. నిఫ్టీ రియాల్టీ ఇండెక్స్ 0.90 శాతం పడిపోగా, నిఫ్టీ మెటల్ ఇండెక్స్ 1.07 శాతం పెరిగింది. 30 షేర్ బీఎస్ఈ ఇండెక్స్‌లో రిలయన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్, ట్రెంట్ లాభాల్లో ముగిశాయి. మరోవైపు ఐసీఐసీఐ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, ఎటర్నల్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా, భారత్ ఎలక్ట్రానిక్స్, మారుతి నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 95.52 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర అంతర్జాతీయ మార్కెట్‌లో 4,472 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.49 వద్ద ఉంది. మరోవైపు ఆసియన్ మార్కెట్లు కూడా ఈ రోజు లాభాల్లోనే ముగిశాయి. హాంకాంగ్ హాంగ్‌సెంగ్ 2 శాతం, దక్షిణ కొరియాకు చెందిన కోస్పి అడ్వాన్సుడ్ 1.3 శాతం, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్ 1.11 శాతం, షాంగై ఎస్ఎస్ఈ కాంపోజిట్ ఇండెక్స్ 0.35 శాతం లాభపడ్డాయి. అమెరికన్ మార్కెట్లు కూడా 1 శాతానికి పైగా లాభాల్లో ముగిశాయి.

### కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్.. ప్రాజెక్ట్‌కు ఒక్కరూ ముందుకు రాలేదు

దిల్లీ: కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన కోల్ గ్యాసిఫికేషన్ స్కీమ్‌కు ఆదరణ కరవైంది. రూ.37,500 కోట్ల ప్రోత్సాహక పథకం కింద ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఒక్కరూ ముందుకు రాలేదు. సెప్టెంబర్ 7తో ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగియనుండగా.. ప్రైవేటు సంస్థల నుంచి గానీ, ప్రభుత్వ రంగం నుంచి గానీ ఒక్క దరఖాస్తూ రాకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. మన దేశంలో బొగ్గు నిల్వలు పుష్కలం. కానీ కర్బన ఉద్గారాల బెడద కారణంగా వాటిని సమర్థంగా వినియోగించుకోలేక.. ఇంధన అవసరాల కోసం దిగుమతులపైనే అధికంగా ఆధారపడుతున్నాం. ఈ సమస్య నుంచి గట్టెక్కేందుకు 'బొగ్గు వాయువీకరణ (కోల్ గ్యాసిఫికేషన్)' విధానాన్ని ఆయుధంగా మలచుకోవాలని కేంద్రం తాజాగా సంకల్పించింది. ఇందుకోసం రూ.37,500 కోట్లతో ప్రోత్సాహక పథకానికి మే నెలలో ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆమోద ముద్ర పడింది. 75 మిలియన్ టన్నుల బొగ్గును గ్యాసిఫై చేయడమే లక్ష్యంగా ఇటీవల ఈ పథకాన్ని కేంద్రం ప్రకటించింది.

# ఫోక్స్‌వ్యాగన్‌లో భారీగా ఉద్యోగాల కోత

## లక్ష మందిని తీసేస్తామని ప్రకటన

జర్మనీకి చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్ భారీగా ఉద్యోగ కోతలకు సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా లక్ష ఉద్యోగాలను తొలగించేందుకు నిర్ణయించినట్లుగా ప్రకటించింది. ఈ దశాబ్దం చివరి నాటికి ఈ ప్రక్రియ పూర్తి కానుందని వెల్లడించారు. ఈ మేరకు కంపెనీ యాజమాన్యం, కార్మిక సంఘాలు ఒక అంగీకారానికి వచ్చాయని పేర్కొంది. ఇందులో ఇప్పటికే 50 వేల ఉద్యోగాల కోతకు అంగీకరించగా.. తాజాగా మరో 50 వేల పోస్టులను తొలగించేందుకు ఆమోదం తెలిపినట్లు చెప్పింది. కాగా, కంపెనీ చరిత్రలోనే కాకుండా ప్రపంచ ఆటోమొబైల్ రంగంలోనే ఇది అతిపెద్ద పునర్వ్యవస్థీకరణగా నిలవనుంది. కంపెనీ ఆర్థికపరమైన అంశాలకు తగినట్లుగా ఉద్యోగుల సంఖ్యను క్రమబద్ధీకరించడం తప్పనిసరని ఫోక్స్‌వ్యాగన్ కంపెనీ ఈ సందర్భంగా పేర్కొంది. అమెరికా సుంకాలు, ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్‌లో హెచ్చుతగ్గులు, ముఖ్యంగా చైనాకు చెందిన సంస్థల నుంచి పెరుగుతున్న పోటీ కారణంగా యూరప్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఈ క్రమంలోనే లేఆఫ్స్‌కు నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఫోక్స్‌వ్యాగన్ కంపెనీలో దాదాపు 6.67 లక్షల మంది పనిచేస్తున్నారు. ఒక్క జర్మనీలోని దాదాపు 43 శాతం మంది విధులు నిర్వహిస్తున్నారు. కాగా, ఆ కంపెనీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా లక్ష ఉద్యోగాలను తగ్గిస్తామని ప్రకటించింది. అంటే మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 15 శాతానికి సమానం అన్నమాట. ఈ ఉద్యోగాల కోతను కార్మిక సంఘాలు వ్యతిరేకించినట్లుగా గతంలో వార్తలు వచ్చాయి.




అయితే తాజా ప్రకటనలో మాత్రం కార్మిక సంఘాలు కూడా అంగీకరించినట్లు తెలపడం గమనార్హం. కాగా, హ్యానోవర్, ఎమ్డెన్, జ్వికావ్, నెకర్సుల్మ్‌లోని నాలుగు జర్మన్ ప్లాంట్ల దీర్ఘకాలిక భవిష్యత్తుపై స్పష్టత లేదని కంపెనీ తెలిపింది. అయితే ఈ ప్లాంట్లకు ప్రత్యామ్నాయ వినియోగ మార్గాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. పూర్తి స్థాయి ప్లాంట్లను జర్మనీలో మూసివేయడం వోక్స్‌వ్యాగన్‌కు ఇదే తొలిసారి కానుందని కార్మిక వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అయితే ప్లాంట్ల మూసివేతకు ఇప్పటివరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఐజీ మెటల్ యూనియన్ స్పష్టం చేసింది. కార్మికులు, లోయర్ సాక్సనీ రాష్ట్రంతో కలిసి చర్చల ద్వారా రాజీ కుదిరిందని తెలిపింది.

# అడోబ్ కొత్త సీఈఓ.. ఎవరీ అనిల్ చక్రవర్తి?

అడోబ్ సంస్థకు కొత్త సీఈఓగా అనిల్ చక్రవర్తి నియమితులయ్యారు. డిసెంబర్ 1 నుంచి ఆయన ఈ బాధ్యతలు చేపట్టనున్నారు. అయితే ఇప్పటి వరకు దాదాపు 18 ఏళ్లుగా సంస్థకు నాయకత్వం వహించిన శంతను నారాయణ్ ఎగ్జిక్యూటివ్ చైర్‌గా కొనసాగనున్నారు. అనిల్ చక్రవర్తి జనవరి 2020లో అడోబ్‌లో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, దాని డిజిటల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ జనరల్ మేనేజర్‌గా చేరారు. సంవత్సరం తరువాత.. అతను కంపెనీ ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో అంతటా ఎంటర్‌ప్రైజ్ కస్టమర్లకు సేవలు అందించే అడోబ్ యొక్క ప్రపంచవ్యాప్త ఫీల్డ్ కార్యకలాపాల బాధ్యతను కూడా స్వీకరించారు. డిసెంబర్ 2021లో, ఆయన డిజిటల్ ఎక్స్‌పీరియన్స్, ప్రపంచవ్యాప్త ఫీల్డ్ ఆపరేషన్స్ విభాగానికి అధ్యక్షుడిగా పదోన్నతి పొందారు. అడోబ్‌లో చేరడానికి ముందు, చక్రవర్తి నాలుగు సంవత్సరాల పాటు ఇన్ఫర్మాటికా సీఈఓగా పనిచేశారు. ఆయన తొలుత 2013లో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్‌గా ఈ ఎంటర్‌ప్రైజ్ క్లౌడ్ డేటా మేనేజ్‌మెంట్ కంపెనీలో చేరారు. తన కెరీర్ ప్రారంభంలో, ఆయన సిమాంటెక్ అండ్ వెరిసైన్‌లలో ఎగ్జిక్యూటివ్ పదవులను నిర్వహించారు. మెకిన్సీ & కంపెనీలో కూడా పనిచేశారు. దీనివల్ల ఆయనకు టెక్నాలజీ పరిశ్రమలోని వివిధ రంగాలలో అనుభవం లభించింది. చక్రవర్తి భారతదేశంలోని వారణాసి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ పట్టా పొందారు. ఆయన మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి మాస్టర్ ఆఫ్ సైన్స్, పిహెచ్.డి. పట్టాలను కూడా పొందారు.



# దౌత్య అనుబంధానికి క్రికెట్ కళ.. జపాన్‌తో టీ20కి టీమిండియా సై..!

ఆసియా క్రీడల సన్నద్ధతలో ఉన్న భారత పురుషుల జట్టు అంతకంటే ముందే జపాన్‌తో టీ20 మ్యాచ్ ఆడనుంది. ఇండియా, జపాన్ మధ్య దౌత్య బంధానికి ప్రతీకగా ఇరుదేశాల జట్లు పొట్టి ఫార్మాట్‌లో తలపడనున్నాయి. భారత్, జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మొదలై 75 ఏళ్లు కావొస్తోంది. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పునస్కరించుకొని.. ఏకైక టీ20 మ్యాచ్ నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని శుక్రవారం భారత క్రికెట్ నియంత్రణ మండలి వెల్లడించింది. ఒలింపిక్స్, పారాలింపిక్స్ ఆతిథ్య హక్కులకోసం ప్రయత్నిస్తున్న భారత్ ఆ దిశగా 'స్పోర్ట్స్ 75'తో తొలి అడుగు వేయనుంది. ఇండియా, జపాన్ మధ్య క్రీడల్లో పరస్పర సహకారం కోసం ప్రధాని నరేంద్ర మోదీ, జపాన్ ప్రధాని సనే తకైచీలు మధ్య ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగానే భారత్, జపాన్ ద్వైపాక్షిక బంధానికి 75 ఏళ్లు వస్తున్నాయి. ఈ సందర్భంగా ఇరుదేశాల క్రికెట్ జట్ల మధ్య టీ20 మ్యాచ్ ఖరారైంది. ఈ అంశంపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మాట్లాడుతూ.. 'చరిత్రాత్మక సందర్భంలో భాగం అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. జపాన్ వేదికగా ఇండియా, జపాన్ పురుషుల జట్లు ఏకైక టీ20 ఆడనున్నాయి. ప్రపంచ క్రికెట్‌లో ఇది చాలా ప్రధానమైనది. జపాన్, తూర్పు ఆసియాలో క్రికెట్ వ్యాప్తికోసం ఈ మ్యాచ్ ఉపయోగపడనుంది' అని వెల్లడించారు. 'భారత్, జపాన్ మధ్య సుదీర్ఘ అనుబంధం, స్నేహం ఉంది. ఇరుదేశాల 75 ఏళ్ల దౌత్య అనుబంధ వేడుకల్లో క్రికెట్ భాగం కానుంది. ఏకైక టీ20 సాధ్యమయ్యేందుకు కృషి చేసిన జపాన్ క్రికెట్ సంఘానికి ధన్యవాదాలు. ఆ దేశంలో క్రికెట్ పురోగతికోసం జేసీఏతో కలిసి బీసీసీఐ చర్యలు తీసుకోనుంది' అని సైకియా పేర్కొన్నారు. జేసీఏ సీఈవో నవోకి మియాజి మాట్లాడుతూ.. 'వరల్డ్ ఛాంపియన్‌ను మా దేశానికి ఆహ్వానించడం మా క్రికెట్ సంఘానికి చరిత్రాత్మకమైన సందర్భం. టీ20 నిర్వహణ కోసం మాతో కలిసి పని చేస్తున్న బీసీసీఐకి కృతజ్ఞతలు. ఇరుదేశాల 75 ఏళ్ల దౌత్య అనుబంధ వేడుకల్లో ఈ మ్యాచ్ చూసేందుకు వచ్చే భారత, క్రికెట్ అభిమానులకు ఆత్మీయ స్వాగతం పలుకుతాం' అని పేర్కొన్నారు. తొయినోకిని సానో ఇంటర్నేషనల్ క్రికెట్ మైదానంలో సెప్టెంబర్ 22వ తేదీన ఏకైక టీ20 మ్యాచ్ ఉంటుంది. భారత కాలమాన ప్రకారం ఉదయం 9:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.




### వరల్డ్‌కప్ విజేతపై రెండేళ్ల నిషేధం.. 62 మందిపై బీసీసీఐ చర్యలు..!



దేశవాళీ క్రికెట్‌లో మెరుస్తున్న యువ క్రికెటర్లకు భారత క్రికెట్ నియంత్రణ మండలి బిగ్ షాకిచ్చింది. అండర్-19 వరల్డ్‌కప్ విజేత రవి కుమార్ అండర్19 స్క్వాడ్‌లోని రోహిత్ యాదవ్‌పై నిషేధం విధించింది. వయసు పరమైన నేరానికి పాల్పడినందున వీరిద్దరిని రెండేళ్లు సస్పెండ్ చేసింది బీసీసీఐ. రోహిత్ యాదవ్‌పై రెండేళ్ల నిషేధం విధించాం. మరో 62మందిని కూడా రెండేళ్ల కాలానికి సస్పెండ్ చేశాం అని శుక్రవారం బీసీసీఐ వర్గాలు తెలిపాయి. భారత అండర్-19 స్క్వాడ్‌లోని రోహిత్ యాదవ్‌పై రెండేళ్ల నిషేధం విధించింది బీసీసీఐ. ఇటీవలే శ్రీలంకపై రాణించి.. ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపికైన ఈ లెగ్ స్పిన్నర్‌కు ఇది ఊహించని షాక్. అలానే 2022లో అండర్-19 వరల్డ్‌కప్ గెలుపొందిన భారత జట్టులోని సభ్యుడు రవి కుమార్ కూడా వేటుకు గురయ్యాడు. ఉత్తరప్రదేశ్‌కు చెదిన రోహిత్ జట్టులో చోటు కోసం తన వయసును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేశాడు. ఈ విషయాన్ని పసిగట్టిన బీసీసీఐ విచారణ చేపట్టింది. శ్రీలంక పర్యటన సమయంలో అతడు సమర్పించిన వయసు ధ్రువీకరణ పత్రాల్లో పుట్టిన సంవత్సరం వేర్వేరుగా ఉంది. ఒకదాంట్లో రోహిత్ 2007లో జన్మించినట్లు ఉండగా.. ఆధార్ కార్డులో మాత్రం 2009లో రోహిత్ పుట్టినట్లు ఉంది. ఇదివరకే ఈ విషయం తెలిసిన బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ రోహిత్‌ను జూనియర్ స్థాయిలో ఆడనివ్వలేదు. ఇప్పుడు బీసీసీఐ కూడా అతడి పుట్టిన సంవత్సరంలో తేడాలు ఉండడాన్ని తీవ్రంగా పరిగణించింది. అతడు తన వయసును దాచేందుకు ప్రయత్నించాడని నిర్ధారించుకున్న భారత బోర్డు రెండేళ్లు సస్పెండ్ చేసింది. అతడితో పాటు వయసు సంబంధిత ధ్రువపత్రాలు సరిగ్గా లేని 62 మందిపై వేటు వేసింది బీసీసీఐ. అంతేకాదు.. ఎడమ చేతివాటం స్పిన్నర్ విశాల్ భాటి సైతం ఈ లిస్ట్‌లో ఉన్నాడు.

## స్పోర్ట్స్

### ఇది ఆరంభం మాత్రమే.. ఆ ఇద్దరి నుంచి చాలా నేర్చుకున్నా..!



మహిళల క్రికెట్‌లో పరుగుల రాణిగా అవతరించిన స్మృతి మంధాన దిగ్గజాలను వెనక్కి నెట్టేసింది. ఆసియా కప్‌లో ఒకేఒక్క మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక రన్స్, ఎక్కువ శతకాలతో రికార్డు నెలకొల్పిన మంధాన.. ఇద్దరి ఆట చూసి తాను స్ఫూర్తి పొందానని చెప్పింది. భారత మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ ఆస్ట్రేలియా వెటరన్ మేగ్ లానింగ్‌ల ప్రభావం తనపై ఎంతో ఉందని చెప్పిన మంధాన.. ఇది అంతం కాదు ఆరంభం మాత్రమేనని అంటోంది. దుబాయ్‌లో జరుగుతున్న మహిళల ఆసియా కప్ లో శతక్కొట్టిన భారత ఓపెనర్ స్మృతి మంధాన రికార్డుల మోత మోగించింది. శుక్రవారం హాంకాంగ్ చైనా బౌలర్లను బెంబేలెత్తించిన ఈ లెఫ్ట్ హ్యాండర్.. పరుగుల శిఖరాన్ని అధిరోహించింది. టీమిండియా మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ రికార్డును.. అటు మేగ్ లానింగ్ అత్యధిక శతకాల రికార్డును బ్రేక్ చేసింది వైస్ కెప్టెన్. మ్యాచ్ అనంతరం మాట్లాడిన మంధాన ఇది ఆరంభం మాత్రమే అని చెప్పింది. భవిష్యత్‌లో మరిన్ని రికార్డులను తన పేరిట రాసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొంది. 'హాంకాంగ్ చైనాతో మ్యాచ్‌లో నేను బ్యాటింగ్‌కు వెళ్లేంత వరకూ అత్యధిక పరుగుల రికార్డు కోసం ఎన్ని రన్స్ చేయాలో? అనేది నాకు తెలియదు. మిథాలీ రాజ్ ఓ లెజెండ్. రోల్ మోడల్ కూడా. మేమంతా ఆమె బ్యాటింగ్ చూస్తూ పెరిగాం. అయితే.. అత్యధిక పరుగులతో మిథాలీ రికార్డును బ్రేక్ చేస్తానని నేను కలలో కూడా అనుకోలేదు. కానీ, ఇప్పుడు టాప్‌లో ఇద్దరు భారతీయులు ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. అలానే మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో 18 సెంచరీలతో మేగ్ లానింగ్(ఆస్ట్రేలియా)ను దాటేయడం చాలా గొప్పగా అనిపిస్తోంది. నా దృష్టిలో 18వ సంఖ్య అనేది చాలా మంచి నంబర్. మహిళల క్రికెట్‌లో దిగ్గజాలైన మిథాలీ, లానింగ్.. ఆటను చూస్తూ నేను చాలా నేర్చుకున్నా' అని మంధాన వెల్లడించింది. ప్రస్తుతం మంధాన పేరిట మూడు ఫార్మాట్లలో 10,869 పరుగులున్నాయి. మిథాలీ 10,868 రన్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతోంది. ఇక సెంచరీల విషయానికొస్తే.. మంధాన 18తో అగ్రస్థానంలో ఉండగా.. లానింగ్, లారా వొల్వార్డ్ (దక్షిణాఫ్రికా)లు 17 శతకాలతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు.



## సంక్రాంతి రేసులో 'కాకా'.. హైదరాబాద్‌లో భారీ షెడ్యూల్!


లటాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద మరోసారి రికార్డులను తిరగరాసేందుకు మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ (కె.ఎస్. రవీంద్ర) మరో అడుగు ముందుకు వేస్తున్నారు. వీరిద్దరి కలయికలో ఇప్పటికే వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'వాల్తేరు వీరయ్య' సంచలన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కాకా' సినిమాకు సంబంధించిన కీలకమైన షూటింగ్ అప్‌డేట్‌ను చిత్రబృందం వెల్లడించింది. ఈ భారీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన తదుపరి కీలక షెడ్యూల్ సెప్టెంబర్ 7వ తేదీ నుంచి హైదరాబాద్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ తాజా షెడ్యూల్‌లో సినిమాలోని కొన్ని ముఖ్యమైన సన్నివేశాలతో పాటు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కించడానికి దర్శకుడు బాబీ ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మాత వెంకట్ నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా నిర్మిస్తున్నారు. నిర్మాణానంతర కార్యక్రమాలు మరియు షూటింగ్‌ను శరవేగంగా పూర్తి చేస్తున్న మేకర్స్, ఈ సినిమాను 2027 సంక్రాంతి కానుకగా జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి కొత్త లుక్‌లో కనిపించబోతున్న ఈ చిత్రంలో ఆయనతో పాటు నటి అనస్వర రాజన్, నివేతా పేతురాజ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


## సూర్య 50వ సినిమా అదేనా..

### 'రోలెక్స్'పై హీరో క్లారిటీ,

### లోకేష్ కనగరాజ్ చేతికి కీలక బాధ్యత!

తమిళ స్టార్ హీరో సూర్య ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ జోష్‌లో ఉన్నారు. కథల ఎంపికలో వైవిధ్యం చూపిస్తూ, కమర్షియల్ సినిమాలతో పాటు కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్‌తోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఆయన.. ప్రస్తుతం భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' వంటి సినిమాలతో సక్సెస్ అందుకున్న సూర్య.. తన నెక్స్ట్ సినిమాల విషయంలో మరింత జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వీటన్నింటికంటే ఇప్పుడు సినీ అభిమానుల దృష్టి సూర్య కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన 50వ సినిమాపైనే ఉంది. ముఖ్యంగా లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'విక్రమ్' సినిమాలో పరిచయం చేసిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ రోలెక్స్‌ను హీరోగా పెట్టి ఓ పూర్తి స్థాయి సినిమా తెరకెక్కనుందనే ప్రచారం ఎప్పటి నుంచో కొనసాగుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై సూర్య స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. కమల్ హాసన్ హీరోగా లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన 'విక్రమ్' సినిమాలో సూర్య కొద్దిసేపు మాత్రమే కనిపించారు. అయితే చివర్లో డ్రగ్ లార్డ్ రోలెక్స్‌గా ఆయన ఇచ్చిన ఎంట్రీ మాత్రం సినిమాకే హైలైట్‌గా నిలిచింది. భయంకరమైన లుక్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్, క్రూరమైన నటనతో సూర్య పోషించిన రోలెక్స్ క్యారెక్టర్ ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. సినిమా పూర్తయిన తర్వాత కూడా రోలెక్స్ పాత్రపై చర్చ కొనసాగింది. ఈ పాత్రను ఆధారంగా చేసుకుని పూర్తి స్థాయి సినిమా రావాలని అప్పటి నుంచే అభిమానులు కోరుతున్నారు. లోకేష్ కనగరాజ్ క్రియేట్ చేసిన లోకేష్ సినిమాటిక్ యూనివర్స్‌లో రోలెక్స్ పాత్రకు ఉన్న ప్రాధాన్యత కూడా ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచింది. తాజాగా సూర్య ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడుతూ.. లోకేష్ కనగరాజ్ ప్రస్తుతం 'రోలెక్స్' కథకు సంబంధించిన పూర్తి స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారని వెల్లడించినట్లు సమాచారం. దీంతో ఇంతకాలం కేవలం ప్రచారంగా వినిపించిన 'రోలెక్స్' ప్రాజెక్ట్‌పై ఇప్పుడు మరోసారి భారీ చర్చ మొదలైంది. లోకేష్ పూర్తి స్థాయి స్క్రిప్ట్ సిద్ధం చేసి సూర్యకు వినిపించిన తర్వాతే ఈ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందనే విషయంలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. సూర్య కెరీర్‌లో 50వ సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌ను అభిమానులు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారు. అందులోనూ 'విక్రమ్'లో రోలెక్స్‌గా సూర్యకు వచ్చిన క్రేజ్‌ను దృష్టిలో పెట్టుకుంటే.. అదే పాత్రతో పూర్తి సినిమా వస్తే అంచనాలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే సూర్య 50వ సినిమా 'రోలెక్స్'గానే ఉంటుందని ఇప్పటివరకు అధికారికంగా ప్రకటించలేదు. సూర్య స్వయంగా చెప్పిన వివరాల ప్రకారం లోకేష్ ఈ కథను సిద్ధం చేస్తున్నారన్న విషయం మాత్రం ప్రాజెక్ట్‌పై ఆసక్తిని మరింత పెంచుతోంది.





## కృష్ణాష్టమి కానుకగా 'కృష్ణంభజే' ఫస్ట్ లుక్ విడుదల.. మార్కండేయుడిగా నటుడు బ్రహ్మాజీ!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో భక్తి, ఆధ్యాత్మిక భావాలతో తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం 'కృష్ణంభజే'. జయశ్రీ మీడియా సమర్పణలో కలాల్ శ్రీనివాస్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు నాగరాజ్ కొట్టే దర్శకత్వం వహిస్తున్నారు. పౌరాణిక మరియు భక్తిరస అంశాల సమాహారంగా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించి తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినీ వర్గాల్లో, ప్రేక్షకులలో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ సీనియర్ నటుడు బ్రహ్మాజీ ఈ సినిమా తొలి లుక్‌ను సోషల్ మీడియా వేదికగా అధికారికంగా విడుదల చేశారు. ఈ చిత్రంలో నటుడు బ్రహ్మాజీ అత్యంత ప్రాధాన్యత కలిగిన మార్కండేయ పాత్రలో కనిపించనున్నారు. విడుదలైన పోస్టర్‌లో ఆయన అచ్చమైన సంప్రదాయ ఆధ్యాత్మిక రూపంలో దర్శనమివ్వడం విశేషం. ఒంటిపై కాషాయ వస్త్రాలు, మెడలో రుద్రాక్ష మాలలు, నుదుటిపై విభూతి రేఖలు ధరించి, చేతిలో ఆయుధంతో ఆయన కనిపించిన తీరు భక్తికి, తపస్సుకు ప్రతీకలా నిలుస్తోంది. ఎప్పుడూ విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించే బ్రహ్మాజీ, ఈ పౌరాణిక భక్తిరస చిత్రంలో పూర్తిగా భిన్నమైన గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ లుక్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రంలో కథాబలంతో పాటు ఆకట్టుకునే ప్రత్యేక సన్నివేశాలకు పెద్దపీట వేసినట్లు చిత్ర యూనిట్ వెల్లడించింది. దర్శకుడు నాగరాజ్ కొట్టే అందించిన బలమైన కథ, కథనాలతో పాటు మాటల రచయితగా వ్యవహరిస్తున్న రచ్చ రవి సంభాషణలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ సినిమాలో ప్రదీష్ హీరోగా నటిస్తుండగా, వంగమయి పటేల్ కథానాయికగా అలరించనున్నారు. వీరితో పాటు మురళీ గౌడ్, రచ్చ రవి, అభయ్ బెతిగంటి, గౌతమ్ రాజు, దయానంద్ రెడ్డి, యాదమ్మ రాజు వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రలు పోషిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ బాధ్యతలను రాము సి.ఎం మరియు సూర్య మీసాల సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. మంథెన త్రినాథ్, సత్య సోమేష్ అందిస్తున్న సంగీతం సినిమాలోని సన్నివేశాలకు ప్రాణం పోయనుందని సమాచారం. ఎడిటర్‌గా జి. రాకేష్ గౌడ్, కొరియోగ్రాఫర్లుగా ఏ.ఆర్. బాబు మరియు బాలకృష్ణ, ఫైట్ మాస్టర్‌గా రవితేజ పని చేస్తున్నారు. శ్రీరాం గుప్త సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్‌గా వివరెడ్డి, పీఆర్‌ఓగా అశోక్ దయ్యాల వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో, త్వరలోనే టీజర్‌తో పాటు ఇతర ప్రచార చిత్రాలను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

## హీరోయిన్ల వివాదంపై తాప్సీ షాకింగ్ కామెంట్స్..

## ప్రేక్షకులనే నిందిస్తూ మేకర్స్ తప్పించుకుంటున్నారా?

సినిమాల్లో హీరోయిన్లను చూపించే విధానం మరోసారి తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన రామ్ చరణ్ 'పెద్ది' , కన్నడ స్టార్ హీరో యష్ నటించిన 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రాల్లో మహిళా పాత్రలను ప్రెజెంట్ చేసిన తీరుపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. హీరోయిన్ల పాత్రలు, వారి లుక్, దుస్తులు, కెమెరా యాంగిల్స్ విషయంలో గ్లామర్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారనే అభిప్రాయాలు నెటిజన్ల నుంచి వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా హీరోయిన్ తాప్సీ పన్ను చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. తన తాజా చిత్రం 'గాంధారి' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన తాప్సీ.. సినిమా పరిశ్రమలో 'డిమాండ్ అండ్ సప్లై' విధానం, సోషల్ మీడియా విమర్శలు, ప్రేక్షకుల అభిరుచులపై కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమాల్లో హీరోయిన్లను గ్లామర్‌గా చూపించడంపై సోషల్ మీడియాలో వచ్చే విమర్శల గురించి తాప్సీని ప్రశ్నించగా.. డిజిటల్ ప్రపంచానికి, గ్రౌండ్ లెవల్‌లో ఉన్న ప్రేక్షకుల అభిప్రాయాలకు చాలా తేడా ఉంటుందని ఆమె చెప్పింది. ముఖ్యంగా మాస్ సినిమాల విషయంలో సోషల్ మీడియాలో వచ్చే విమర్శలు సినిమాలపై పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని తాప్సీ అభిప్రాయపడింది. నెట్‌లో ఎంత చర్చ జరిగినా.. అదే గ్లామర్ ఫొటోలను జూమ్ చేసి, వివిధ యాంగిల్స్‌లో వీడియోలు తయారు చేసి వైరల్ చేసే వాళ్లు కూడా సోషల్ మీడియాలోనే ఉన్నారని ఆమె పేర్కొంది. అంటే ఒకవైపు అదే కంటెంట్‌ను విమర్శిస్తూ.. మరోవైపు దానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను వైరల్ చేయడం కూడా జరుగుతోందని తాప్సీ చెప్పుకొచ్చింది. దీనిని బట్టి అలాంటి కంటెంట్‌కు సోషల్ మీడియాలో కొంత మేర ఆదరణ ఉందనే విషయాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమని ఆమె అభిప్రాయపడింది. సినిమా పరిశ్రమలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు వస్తున్నాయన్న దానిపై తాప్సీ తన అభిప్రాయాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఇండస్ట్రీలో కూడా డిమాండ్ అండ్ సప్లై సూత్రమే పనిచేస్తుందని ఆమె చెప్పింది. ప్రేక్షకులు ఇలాంటి కంటెంట్‌ను కోరుకుంటున్నారని, దాని ద్వారా సినిమాలకు డబ్బులు వస్తాయని నిర్మాతలు, దర్శకులు భావించినప్పుడు అదే తరహా సినిమాలు, సన్నివేశాలు తెరకెక్కుతాయని తాప్సీ పేర్కొంది. అలా క్రమంగా సినిమా కథ, కళ, నటన వంటి అంశాలు వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని ఆమె అభిప్రాయపడింది. కరోనా మహమ్మారికి ముందు సినీ పరిశ్రమ మంచి మార్పు దిశగా పయనించిందని తాప్సీ చెప్పింది. అయితే ప్రస్తుతం మళ్లీ కొన్ని పాత పద్ధతులు తిరిగి వస్తున్నాయని ఆమె అభిప్రాయపడింది. సినిమా ఆశించిన స్థాయిలో లేకపోతే దానికి ప్రేక్షకుల అభిరుచులను కారణంగా చూపుతూ మేకర్స్ తప్పించుకునే పరిస్థితి ఉందని తాప్సీ వ్యాఖ్యానించింది. నటీనటులు పరిశ్రమలో మార్పు కోసం ఎంత ప్రయత్నించినా.. ప్రేక్షకుల నుంచి మద్దతు లేకపోతే ఆ పోరాటంలో విజయం సాధించడం కష్టమని ఆమె చెప్పుకొచ్చింది.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS. published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512